

ఈశాన్య భారతం దేశానికే 'గ్రోత్ ఇంజిన్': ప్రధాని మోదీ

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



కర్నాటకలో 22 నుంచి కుల గణన

సంపుటి : 03 సంచిక : 214 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, ఆదివారం 14-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

జగన్ ను, నన్ను నోటికొచ్చినట్టు తిడతారు...

## పవన్ ను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?

**ఇది జనసేన గూండాయిజం అని మండిపాటు**

పవన్ ను ప్రశ్నించిన ఆర్ఎంపీ వైద్యుడిపై జనసైనికులు దాడి చేశారన్న పేర్ని నాని

ఇది జనసేన గూండాయిజం అని మండిపాటు

దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్



ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఓ యూట్యూబ్ ఛానల్‌లో విమర్శనాత్మక వ్యాఖ్యలు చేశారన్న కారణంతో ఆర్ఎంపీ వైద్యుడిపై జన సైనికులు దాడికి పాల్పడిన ఘటన మచిలీపట్నంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ దాడిని మాజీ మంత్రి, మిగతా 2లో

## నక్సలైట్లందరూ సరెండర్ అవ్వాలి




ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది నక్సలైట్లు మరణించడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు.

ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సీఆర్‌పీఎఫ్ కోబ్రా కమాండోలు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డీఆర్‌జీ దళాలను ఆయన అభినందించారు.

ఈ జాయింట్ ఆపరేషన్‌లో రూ. కోటి రివార్డు ఉన్న నక్సలైట్ కమాండర్ బాలాకృష్ణ అలియాస్ మనోజ్‌ను కూడా హతమార్చామని ఆయన తెలిపారు.

## రూ. 250 కోట్ల అవినీతి జరిగిందన్న ప్రచారంలో నిజం లేదు

**అన్నదాతను నిండా ముంచి... నేడు నీతులా?: అచ్చెన్నాయుడు**

రాష్ట్రంలో ముదురుతున్న యూరియా కొరత వివాదం

కూటమి ప్రభుత్వంలో యూరియా అవినీతి జరిగిందన్న వైసీపీ

రూ. 250 కోట్ల అవినీతి జరిగిందని విపక్షాల ఆరోపణ

ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి అచ్చెన్నాయుడు

ఒక్క రూపాయి అదనంగా తీసుకోలేదని స్పష్టం చేసిన మంత్రి



రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత అంశం ఇప్పుడు అధికార, విపక్షాల మధ్య తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. యూరియా సరఫరాలో కూటమి ప్రభుత్వం విఫలమైందంటూ వైసీపీ విమర్శలు గుప్పిస్తుండగా, అధికారపక్షం కూడా అదే స్థాయిలో బదులిస్తోంది. ఈ క్రమంలో ఇరుపక్షాల మధ్య విమర్శలు, మిగతా 2లో

### యూరియా కోసం మహిళలను రోడ్డుపై నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



- సీఎం రేవంత్ రెడ్డి రైతులను గోస పెడుతున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు.
- షాబాద్ లో మాజీ జడ్పీటీసీ అవినాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
- యూరియా కోసం రోజుల తరబడి రైతులను తిప్పలు పెడుతున్నారని, ఆడబిడ్డలను గంటల తరబడి లైన్లలో నిలబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి రైతులను గోస పెడుతున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. యూరియా కోసం రోజుల మిగతా 2లో

## గోదావరి పుష్కరాలకు

# సన్నద్ధం కండి

**టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.**

**శాశ్వత ఘాట్ల నిర్మాణం చేపట్టండి**

**ఆలయాలను సందర్శించి ప్రత్యేకంగా జాబితాను సిద్ధం చేయండి**

**గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి**

గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఆలయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో శాశ్వత ఘాట్ల నిర్మాణం చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

బంజారా హిల్స్ లోని ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గోదావరి పుష్కరాల సన్నద్ధత, ముందస్తు ప్రణాళికలపై దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు

ఈ భేటీలో మంత్రి కొండా సురేఖ తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లపై కీలక సూచనలుచ చేశారు.

గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు సీఎం రేవంత్ రెడ్డి తీసుకోవాలన్నారు.

బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఆలయాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఆలయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో మిగతా 2లో

### సైబర్ దాడుల ముప్పును సమష్టిగా ఎదుర్కొందాం



- దేశంలో డిజిటల్ విప్లవం నడుస్తున్న సమయంలో సైబర్ దాడుల ముప్పు కూడా పెరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.
- దేశవ్యాప్తంగా ఉన్న స్టార్టప్‌లు, ప్రొఫెషనల్స్, విద్యార్థులను ఒకచోట చేర్చి వారు చేపట్టే కొత్త ఆవిష్కరణలు, ఆలోచనలతో పౌరులను, సంస్థలతోపాటు ఆర్థిక వ్యవస్థను రక్షించాలన్నారు.
- అందుకు అవసరమైన సాధనాలను రూపకల్పన చేసేందుకు వేదికలుగా 'హ్యాకథాన్' వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

దేశంలో డిజిటల్ విప్లవం నడుస్తున్న సమయంలో సైబర్ దాడుల ముప్పు కూడా పెరుగుతోందని మిగతా 2లో

ఏపీ

### పాలస్తీనా దేశం ఏర్పాటు అసాధ్యం: నెతన్యాహు

వెస్ట్ బ్యాంక్‌లో వేలాది కొత్త ఇళ్ల నిర్మాణానికి ఆమోదం

వివాదాస్పద ఈ-1 సెటిల్‌మెంట్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఒప్పందం



పాలస్తీనా దేశం ఏర్పాటును తాము అంగీకరించబోమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన ప్రకటన చేశారు. ఇకపై పాలస్తీనా అనే దేశం ఉండబోదని మిగతా 2లో

### బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోకు 27 ఏళ్ల జైలు శిక్ష

తిరుగుబాటుకు యత్నించిన కేసులో సుప్రీం కోర్టు సంచలన తీర్పు

బ్రెజిల్ రాజకీయాల్లో సంచలనం నమోదైంది.



బ్రెజిల్ రాజకీయాల్లో సంచలనం నమోదైంది. దేశంలో తిరుగుబాటుకు యత్నించారన్న ఆరోపణలతో నమోదైన కేసులో మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోను దోషిగా తేల్చిన సుప్రీం ఫెడరల్ కోర్టు, ఆయనకు 27 సంవత్సరాల మూడు నెలల కఠిన కారాగార శిక్ష విధించింది. మిగతా 2లో

### భారత్‌తో బంధం మాకు అత్యంత కీలకం

భారత్‌తో సంబంధం ప్రపంచంలోనే తమకు అత్యంత కీలకమైనదని వెల్లడి

భారత్‌లో అమెరికా రాయబారిగా ట్రంప్ నామినీ సెర్గియో గోర్ వ్యాఖ్య



ప్రపంచంలో అమెరికాకు అత్యంత ముఖ్యమైన సంబంధాలలో భారత్‌ది ఒకటని, భారత్ ఒక కీలక వ్యూహాత్మక భాగస్వామి అని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగతా 2లో

## జగన్‌ను అందుకే ఇంటికి పంపారు



- జగన్ ఐదేళ్ల పాలనపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు
- అరాచకాలను భరించలేకే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని వ్యాఖ్య
- సూపర్ సిక్స్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలు నవ్వు తెప్పిస్తున్నాయన్న మంత్రి
- చెప్తే వినరు.. గిల్లితే ఏడుస్తారు మిగతా 2లో

ఏపీలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుపై పవన్ దృష్టి

తెలుగు సినిమా పరిశ్రమకు ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ

ఢిల్లీ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సందర్శన

ఎన్ఎస్‌డీ ప్రాంగణంలో ఆసక్తిగా పుస్తకాల కొనుగోలు

నూతన ఉపరాష్ట్రపతికి పవన్ శుభాకాంక్షలు

ఎన్డీఏ నాయకత్వానికి, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు

ఏపీలో ఎన్ఎస్డీ క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.

ఢిల్లీలో ఉప రాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి ఆయన హాజరయ్యారు.

అనంతరం నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఆఫీస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ విలేకరులతో మాట్లాడుతూ విస్తృత అనుభవం కలిగిన రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవికి మరింత గౌరవాన్ని తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ అవుతుంది

**జగన్ అసెంబ్లీకి రావాలి: పవన్ కల్యాణ్**

**వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమో**

ఏపీలో ఎన్ఎస్డీ క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. మిగతా 2లో



### 'చట్టం ప్రకారం దళితులకే ఆ భూములు దక్కుతాయి'



- నాగాపురంలో 21 మంది దళితులకు 42 ఏళ్ల క్రితం ప్రభుత్వమే భూమి ఇచ్చిందని, ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ దాని మీదే వారు జీవనం గడుపుతున్నారని మాజీ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు.
- ఇప్పుడు దళితులకి ఆ రోజు ఇచ్చిన భూమి తనదేనంటూ ఓ ప్రైవేటు వ్యక్తి కోర్టుకెళ్లాడని, ప్రభుత్వమే ఆ ప్రైవేటు వ్యక్తి మద్దతు పలకడం సిగ్గుచేటన్నారు. మిగతా 2లో

## పాలస్తీనా దేశం ఏర్పాటు అసాధ్యం: నెతన్యాహు

ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటనకు బలం చేకూరుస్తూ, వెస్ట్ బ్యాంక్‌లోని మాలే అదుమిమ్ సెటిల్‌మెంట్ ప్రాంతంలో ఆయన పర్యటించారు. ఈ భూభాగంలో వేలాది కొత్త గృహాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు. జెరూసలేంకు తూర్పున ఉన్న ఈ ప్రాంతంలో వివాదాస్పద 'ఈ-1' సెటిల్‌మెంట్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించిన ఒప్పందంపై కూడా నెతన్యాహు సంతకం చేశారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాలస్తీనాకు ప్రత్యేక దేశంగా గుర్తింపు ఇచ్చేందుకు కొన్ని పశ్చిమ దేశాలు ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో నెతన్యాహు ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఖతార్‌లో హమాస్ నేతలపై దాడి విషయంలో అంతర్జాతీయంగా విమర్శలు ఎదుర్కొంటున్నప్పటికీ, ఇజ్రాయెల్ ఈ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. ఒకవేళ మిత్రదేశాలు కూడా వ్యతిరేకిస్తే ఇజ్రాయెల్ ఒంటరిగా నిలబడాల్సి వస్తుంది. జెరూసలేంకు తూర్పున సుమారు 12 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ఈ-1 ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టాలని ఇజ్రాయెల్ చాలాకాలంగా భావిస్తోంది.

## బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోకు 27 ఏళ్ల జైలు శిక్ష

ఈ కేసుకు సంబంధించి ఐదుగురు సభ్యుల ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు బోల్సోనారోను దోషిగా నిర్ధారిస్తూ గురువారం తీర్పు వెలువరించారు. తిరుగుబాటుకు కుట్ర పన్నడం, ప్రజాస్వామ్య పాలనను హింసాత్మకంగా రద్దు చేసే ప్రయత్నం, సాయుధ క్రిమినల్ సంస్థలో భాగస్వామ్యం, ప్రభుత్వ ఆస్తులకు తీవ్ర నష్టం కలిగించడం, వారసత్వ సంపదను ధ్వంసం చేయడం వంటి ఐదు కీలక అభియోగాలపై 70 ఏళ్ల బోల్సోనారోను దోషిగా తేల్చారు. జస్టిస్ కార్మెన్ లూసియా, జస్టిస్ క్రిస్టియానో జానిన్ గురువారం తమ ఓటు వేయడంతో శిక్ష ఖరారైంది. అంతకుముందే జస్టిస్ అలెగ్జాండర్ డి మోరేస్, జస్టిస్ ఫ్లేవియో డీనో కూడా ఆయనను దోషిగా పేర్కొన్నారు. అయితే, ధర్మాసనంలోని జస్టిస్ లూయిజ్ ఫక్స్ మాత్రం బోల్సోనారోను నిర్దోషిగా ప్రకటించారు. ప్రస్తుతం బోల్సోనారో గృహ నిర్బంధంలో ఉన్నారు. ఈ తీర్పుపై 11 మంది సభ్యులు గల పూర్తిస్థాయి సుప్రీం కోర్టు ధర్మాసనానికి అప్పీల్ చేసుకునే అవకాశం ఆయనకు ఉంది. విచారణ తుది దశకు ఆయన వ్యక్తిగతంగా హాజరుకాలేదు.

## భారత్‌తో బంధం మాకు అత్యంత కీలకం

భారత్‌లో అమెరికా తదుపరి రాయబారిగా అధ్యక్షుడు ట్రంప్ నామినేట్ చేసిన సెర్గియో గోర్, తన నియామకానికి సంబంధించిన సెనేట్ విచారణలో ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ప్రస్థానం కేవలం ఆ ప్రాంతాన్నే కాకుండా యావత్ ప్రపంచ గమనాన్ని నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. సెనేట్ విచారణలో సెర్గియో గోర్ మాట్లాడుతూ, తాను రాయబారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్‌తో రక్షణ, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. "భౌగోళికంగా భారత్ స్థానం, దాని ఆర్థిక వృద్ధి, సైనిక సామర్థ్యాలు ఆ దేశాన్ని ప్రాంతీయ స్థిరత్వానికి మూలస్తంభంగా నిలబెట్టాయి. ఇరు దేశాల ఉమ్మడి భద్రతా ప్రయోజనాలను, శ్రేయస్సును ముందుకు తీసుకెళ్లడంలో భారత్ పాత్ర ఎంతో కీలకం" అని ఆయన వివరించారు. రక్షణ సహకారం, న్యాయమైన వాణిజ్యం, ఇంధన భద్రత, సాంకేతిక రంగాలలో పురోగతి సాధించడమే తన లక్ష్యమని గోర్ పేర్కొన్నారు.

## యూరియా కోసం మహిళలను రోడ్డుపై నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

తరబడి రైతులను తిప్పలు పెడుతున్నారని,ఆడబిడ్డలను గంటల తరబడి లైన్లలో నిలబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. షాబాద్ లో మాజీ జడ్పీటీసీ అవినాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు వానాకాలానికి ముందే సాగు విస్తీర్ణం అంచనా వేసి,యూరియా ఎంత అవసరమో ముందుగానే సిద్ధం చేసేవారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు రైతులు రెండు నెలలుగా యూరియా కోసం తిప్పలు పడుతుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదని విమర్శించారు. పైగా రైతులు చెప్పులు లైన్లలో పెట్టి పడిగాపులు కాస్తుంటే,పడేసిన చెప్పులు తీసుకొచ్చి లైన్లలో పెడుతున్నారని మంత్రులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇంకొందరు మంత్రులు రైతుల యూరియాను ఇండ్లలో దాచుకుంటున్నారని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు పోలీస్ స్టేషన్లలో టోకన్లు ఇస్తున్నారని,నిలదీస్తే పోలీసులు ఓ రైతును చెంపమీద కొట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పరిస్థితి దారుణంగా ఉందని,ఆ పార్టీ నేతలు వార్డ్ మెంబర్ కూడా గెలిచే పరిస్థితి లేదన్నారు. అందుకే రేవంత్ రెడ్డి నేడు, రేపు అని స్థానిక సంస్థల ఎన్నిలు వాయిదా వేస్తున్నాడని ఎద్దేవా చేశారు.

## సైబర్ దాడుల ముప్పును సమష్టిగా ఎదుర్కొందాం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న స్టార్టప్‌లు, ప్రొఫెషనల్స్, విద్యార్థులను ఒకచోట చేర్చి వారు చేపట్టే కొత్త ఆవిష్కరణలు, ఆలోచనలతో పౌరులను, సంస్థలతోపాటు ఆర్థిక వ్యవస్థను రక్షించాలన్నారు. అందుకు అవసరమైన సాధనాలను రూపకల్పన చేసేందుకు వేదికలుగా 'హ్యాకథాన్' వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రిప్టో కరెన్సీ లావాదేవీలను ట్రాక్ చేయడం, డీప్‌ఫేక్ వీడియోలు, వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లను ఎదుర్కోవడానికి కృషి చేస్తున్నారన్నారు. సైబర్ సెక్యూరిటీ, సైబర్ నేరాల డైనమిక్ సవాళ్లను ఎదుర్కోవడం ముందున్న ముఖ్యమైన కర్తవ్యమని, వీటిని ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. రామాంతాపూర్ లోని సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో సైఫర్‌కాప్ 2025" అవార్డుల ప్రదానోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందిస్తూ ట్రోఫిలతోపాటు సర్టిఫికెట్లను ప్రదానం చేసి సీడీటీఐ త్రైమాసిక పత్రిక హొరిజన్ ఆవిష్కరించారు.

## జగన్‌ను అందుకే ఇంటికి పంపారు

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఐదేళ్ల జగన్ పాలనలో అరాచకాలను భరించలేకనే, ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ఇంటికి పంపారని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. విజయవాడలో పర్యటించిన సందర్భంగా కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. 'సూపర్ సిక్స్' పథకాలపై జగన్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే నాయకుడు చంద్రబాబు అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల నేపాల్‌లో జరిగిన దాడుల ఘటనను మంత్రి ప్రస్తావించారు. అక్కడ చిక్కుకుపోయిన ఆంధ్రప్రదేశ్ వారిని మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకుని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చారని కొల్లు రవీంద్ర తెలిపారు.

## 'చట్టం ప్రకారం దళితులకే ఆ భూములు దక్కుతాయి'

కృష్ణాజిల్లా: నాగాపురంలో 21 మంది దళితులకు 42 ఏళ్ల క్రితం ప్రభుత్వమే భూమి ఇచ్చిందని, ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ దాని మీదే వారు జీవనం గడుపుతున్నారని మాజీ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. ఇప్పుడు దళితులకి ఆ రోజు ఇచ్చిన భూమి తనదేనంటూ ఓ ప్రైవేటు వ్యక్తి కోర్టుకెళ్లాడని, ప్రభుత్వమే ఆ ప్రైవేటు వ్యక్తి మద్దతు పలకడం సిగ్గుచేటన్నారు. ఈ రాష్ట్రంలో దళితులకు అంబేద్కర్ రూపొందించిన చట్టం ఉందని, చట్ట ప్రకారం ఆ భూములు దళితులకే దక్కుతాయని మేరుగ స్పష్టం చేశారు. 'తప్పుడు సర్వే రిపోర్టులు ఇచ్చిన వారి పై కేసులు పెట్టాలి. అధికారులు కళ్లు మూసుకుని వ్యవహరిస్తున్నారు. దళితులకు అండగా ఉండేందుకు మేం వస్తే నోటీసులిచ్చారు.

## ఈశాన్య భారతం దేశానికే 'గ్రోత్ ఇంజిన్': ప్రధాని మోదీ

ఈశాన్య భారతదేశం ఇప్పుడు దేశానికే ఒక 'గ్రోత్ ఇంజిన్' (వృద్ధి చోదక శక్తి) అని, గత 11 ఏళ్లలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం మిజోరంలో పర్యటించిన ఆయన, రాష్ట్రంలో రూ. 9,000 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఒకప్పుడు 'సరిహద్దు రాష్ట్రం'గా పిలిచే ఈశాన్యం, ఇప్పుడు దేశానికి 'ఫ్రంట్ రన్నర్'గా మారిందని ఆయన అభివర్ణించారు. ఈ పర్యటనలో భాగంగా అత్యంత కీలకమైన 51.38 కిలోమీటర్ల బైరబీ-సైరంగ్ రైల్వే ప్రాజెక్టును ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. దీంతో పాటు ఐజ్వాల్‌ను దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, కోల్‌కతా, గువాహటిలతో కలిపే మూడు కొత్త రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కొత్త రైల్వే లైన్, సర్వీసులతో మిజోరం కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడనుంది. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'కాలాదాన్ మల్టీమోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్ట్' గురించి ప్రస్తావించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే మిజోరంతో పాటు ఇతర ఈశాన్య రాష్ట్రాలు నేరుగా బంగాళాఖాతంతో అనుసంధానం అవుతాయని తెలిపారు. మయన్మార్ మీదుగా సాగే ఈ రవాణా కారిడార్, భారతదేశ 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'లో భాగమని, ఇది ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుందని మోదీ వివరించారు.

## కర్నాటకలో 22 నుంచి కుల గణన

బెంగళూరు: కర్నాటకలో సెప్టెంబర్ 22 నుంచి రాష్ట్ర కులగణన మొదలుకానుందని సీఎం సిద్ధరామయ్య వెల్లడించారు. అక్టోబర్ 7వ తేదీ వరకు ఇది పూర్తి కానుందన్నారు. దీని కోసం సుమారు రూ.420 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ సర్వేగా పిలిచే ఈ సర్వేకు కర్నాటక రాష్ట్ర వెనుకబడిన కులాల కమిషన్ చైర్‌పర్సన్ మధుసూదన్ ఆర్ నాయక్ సారథ్యం వహించనున్నారన్నారు. ఇందులో శాస్త్రీయంగా రూపొందించిన 60 ప్రశ్నలతో రాష్ట్రంలోని ఏడు కోట్ల మంది ప్రజలు, 2 కోట్ల కుటుంబాల సామాజిక, విద్యాపరమైన స్థితిగతులను తెల్సుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. డిసెంబర్ కల్లా సర్వే నివేదిక అందే అవకాశాలున్నాయన్నారు. దసరా సెలవుల్లో సుమారు 1.75 లక్షల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సర్వేను చేపడతారన్నారు.

# గోదావరి పుష్కరాలకు సన్నద్ధం కండి

శాశ్వత ఘాట్ల నిర్మాణం చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బంజారా హిల్స్ లోని ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గోదావరి పుష్కరాల సన్నద్ధత, ముందస్తు ప్రణాళికలపై దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో మంత్రి కొండా సురేఖ తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లపై కీలక సూచనలుచ చేశారు. టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు సీఎం రేవంత్ రెడ్డి తీసుకోవాలన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఆలయాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకు సంబంధించి పూర్తి జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా ఆలయాల పరిధిలో ప్రస్తుతం ఉన్న ఘాట్లను విస్తరించడంతో పాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పుష్కరాల సమయంలో దాదాపు 2 లక్షల మంది ఒకేసారి ఘాట్ల వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరుగా ఘాట్స్ డిజైన్లు రూపొందించాలని, ఈ అంశంలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు ఇతర ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేకంగా జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. జాతీయ రహదారులు, రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రతీ ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరుగా ఘాట్స్ డిజైన్లు రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల్లో పర్యాటక శాఖ, నీటిపారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు .ప్రయాణికులకు వేగవంతమైన, రైలు రోడ్డుపర్యాటక ప్రాంతాలను అనుసంధానం చేసేలా రైల్వే ప్రాజెక్టులకు రూపకల్పన చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులను కోరారు. రాష్ట్రంలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలకు సంబంధించి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవతోపాటు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షించారు. వివరాలు సీఎం మాటల్లోనే.... పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది. అవసరమైన నిధులను సమకూర్చటంతోపాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్‌మెంట్లు ఉండాలి. దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలి. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశాం. అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్‌మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసింది.

# తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ అవుతుంది

ఢిల్లీలో ఉప రాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి ఇవాళ ఆయన హాజరయ్యారు. అనంతరం నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఆఫీస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ విలేకరులతో మాట్లాడుతూ విస్తృత అనుభవం కలిగిన రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవికి మరింత గౌరవాన్ని తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యసభలో సార్థకమైన చర్చలు జరగడానికి ఆయన తోడ్పడతారనే నమ్మకం ఉందన్నారు. ఈ అత్యున్నత పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా ఎంపిక చేసిన బీజేపీ నాయకత్వం, ఎన్డీఏ మిత్రపక్ష నేతలకు, ప్రధాని మోడీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

రాయితీలున్న చోటుకే సినీ ఇండస్ట్రీ

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా మినీ ఇండియాలా అనిపిస్తోందని పవన్?కల్యాణ్?పేర్కొన్నారు. తనకు నటన నేర్పిన సత్యమూర్తి దీని గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస పెరుగుతుందని అభిప్రా యపడ్డారు. తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ స్థాయికి ఎదిగిందన్నారు. తెలుగు సినీ ఇండస్ట్రీ ప్రపంచవ్యాప్తంగా ఉందని పేర్కొన్నారు. ఎక్కడ ఎక్కువ సౌకర్యాలు, రాయితీలు ఉంటాయో అక్కడికి ఇండస్ట్రీ వెళ్తుందని తెలిపారు. సినీ పరిశ్రమకు ఏపీ సర్కార్ కూడా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ రూపొందిస్తున్నామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. రాజ్యాంగాన్ని గౌరవించి మాజీసీఎం జగన్ అసెంబ్లీకి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్?కల్యాణ్?సూచించారు. వైసీపీ రాజ్యాంగం వేరే ఉండి ఉంటదని వ్యాఖ్యానించారు. అది భారత రాజ్యాంగాన్ని పాటించే తమ ప్రభుత్వంలో చెల్లదని పవన్?కల్యాణ్?స్పష్టం చేశారు.

భారత రాజ్యాంగాన్ని గౌరవించి వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. బహుశా వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనని, కానీ అది తమ ప్రభుత్వంలో చెల్లదని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డీ) క్యాంపస్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని పవన్ తెలిపారు. ఈ ముఖ్యమైన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో త్వరలోనే చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఒక చిన్నపాటి భారతదేశంలా ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. తనకు నటనలో శిక్షణ ఇచ్చిన గురువు సత్యమూర్తి ఈ సంస్థ గురించి ఎంతో గొప్పగా చెప్పేవారని ఆయన గుర్తుచేసుకున్నారు. సమాజంలో కళలకు సరైన ప్రోత్సాహం లేకపోతే హింస పెరిగే ప్రమాదం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, సినీ పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీకి అవసరమైన సౌకర్యాలు, రాయితీలపై తగిన కార్యాచరణ రూపొందిస్తున్నామని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పవన్ హాజరయ్యారు. అపార అనుభవజ్ఞుడైన రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవికి మరింత గౌరవాన్ని తీసుకువస్తారని, ఆయన నేతృత్వంలో రాజ్యసభలో అర్థవంతమైన చర్చలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమాగా మారుతోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఆయన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్‌డీ క్యాంపస్ చూస్తుంటే మినీ ఇండియాను చూసినట్టు అనిపించింది. నాకు నటనలో శిక్షణ ఇచ్చిన గురువు సత్యానంద్ గారు ఎన్ఎస్‌డీ గురించి తరచుగా చెప్పేవారు. కళలు లేని సమాజంలో హింస ప్రబలే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, కళా రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని ఆయన తెలిపారు. యువ కళాకారులకు శిక్షణ ఇచ్చేందుకు, ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి సంస్థలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ఢిల్లీ పర్యటనలో రాజకీయ కార్యక్రమాలతో పాటు తనకున్న పుస్తకాసక్తిని కూడా చాటుకున్నారు.

## జగన్ ను, నన్ను నోటికొచ్చినట్టు తిడతారు... పవన్ ను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?

వైసీపీ నేత పేర్ని నాని తీవ్రంగా ఖండించారు. ఇది జనసేన ముసుగులో జరుగుతున్న రౌడీయిజం అని, ఇలాంటి వారిని పోలీసులు అదుపు చేయకపోతే భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారతారని ఆయన హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే, మచిలీపట్నం మండలం సత్రంపాలేనికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు గిరిధర్, మంగళవారం ఓ యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో పవన్ కల్యాణ్ ఎన్నికల హామీలపై కొన్ని ప్రశ్నలు సంధించారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన వందలాది మంది జన సైనికులు నిన్న రాత్రి గిరిధర్ ఇంటి ముందు ధర్నాకు దిగారు. అనంతరం ఆయనపై దాడి చేసి, బలవంతంగా క్షమాపణ చెప్పించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విషయం తెలుసుకున్న పోలీసులు గిరిధర్‌ను చిలకలపూడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనకు మద్దతుగా వైసీపీ నేతలు, కార్యకర్తలు స్టేషన్‌కు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న మాజీ మంత్రి పేర్ని నాని, జరిగిన ఘటనపై పోలీసులను ఆరా తీశారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ.. "కేవలం పవన్‌ను ప్రశ్నించినందుకే వంద మందికి పైగా జనసేన గూండాలు గిరిధర్‌పై, ఆయన ఇంటిపై దాడి చేసి బీభత్సం సృష్టించారు. బలహీన వర్గానికి చెందిన రజకుడనే చిన్నచూపుతోనే ఈ దాడికి పాల్పడ్డారు. పవన్‌ను ఎంతోమంది విమర్శిస్తున్నారు, వారిపై ఎందుకు ప్రతాపం చూపడం లేదు? బలహీనులే మీకు కనిపిస్తారా?" అని ప్రశ్నించారు. "జగన్ మోహన్ రెడ్డిని, నన్ను నోటికొచ్చినట్లు తిడతారు. కానీ పవన్‌ను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా? నమస్కారం పెట్టలేదని పోలీసులనే కొట్టే స్థాయికి వచ్చారు. ఈ గూండాలను తక్షణం అదుపు చేయాలి. గిరిధర్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని పేర్ని నాని డిమాండ్ చేశారు. అనంతరం ఇరు పార్టీల నేతలు పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. షర్మిల మీడియాతో మాట్లాడుతూ..'నా కొడుకు ఇంకా రాజకీయాల్లోకి అడుగే పెట్టలేదు. అప్పుడే వైసీపీకి భయమెందుకు మొదలైందో తెలియడం లేదు. నా కుమారుడికి రాజారెడ్డి పేరుపెట్టిందే నా తండ్రి రాజశేఖర్ రెడ్డి. ఎన్ని కుక్కలు మొరిగినా నా కొడుకు బరాబర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుడే' అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, ఇదిలా ఉంటే వైఎస్ రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?.. తల్లికి అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి అడుగు పెట్టబో తున్నారా?.. అని సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇందుకు షర్మిల ఇవాళ వెంట కర్నూలు ఉల్లి మార్కెట్‌కు రాజారెడ్డి రావడమే కారణం. అంతేకాదు.. ఇంటి దగ్గర అమ్మమ్మ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్న తర్వాతే రాజారెడ్డి కర్నూలు ఉల్లి మార్కెట్‌కు వచ్చారనే చర్చ జరుగుతోంది. వైఎస్ షర్మిల తనయుడు రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఖాయమంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో కచ్చితంగా అవసరం అయినప్పుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తారంటూ షర్మిల క్లారిటీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఫైర్ అయ్యారు. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడు.. అందుకే ఆయన చెప్పినట్లు ఆడుతున్నాడని ఆమె ఆరోపించారు. వైఎస్సార్ మరణం వెనక రిలయన్స్ ఉందన్న జగన్.. మోదీ వల్లే వారికి రాజ్యసభ ఇచ్చారని విమర్శించారు. జగన్ చేస్తున్నది రాజకీయ వ్యభిచారం కాదా..? అంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీతో మాజీ సీఎం జగన్ అక్రమ పొత్తు పెట్టుకున్నారని షర్మిల ఆరోపించారు. జగన్‌కు అసలు ఐడియాలజీ మిగిలి ఉందా.. లేకపోతే బీజేపీ ఐడియాలజీనే వైసీపీ అనుసరిస్తుందా? అని అనుమానం వ్యక్తం చేశారు. కూటమిలో భాగంగానే జగన్ ఉన్నారని ఆరోపించారు. ఆ విషయం ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. జగన్ ఏ ముఖం పెట్టుకుని ప్రజలకు సమాధానం చెబుతారో చెప్పాలని మండిపడ్డారు. జగన్‌కు దమ్ముంటే బీజేపీకి వైసీపీ తోక పార్టీ, తొత్తు పార్టీ అని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

# రూ. 250 కోట్ల అవినీతి జరిగిందన్న ప్రచారంలో నిజం లేదు

ప్రతివిమర్శలతో రాజకీయం వేడెక్కింది. రైతులకు అందించాల్సిన యూరియా బస్తాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను గాలికొదిలి, అవినీతికి పాల్పడుతోందని విమర్శలు చేస్తున్నారు. జగన్ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశామని, ఇప్పుడు పరిస్థితి తలకిందులైందని వారు ఆరోపిస్తున్నారు. వైసీపీ ఆరోపణలపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. యూరియాలో అవినీతి జరిగిందంటూ వైసీపీ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. యూరియాకు సంబంధించి రూ. 250 కోట్ల అవినీతి జరిగిందంటూ చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన కొట్టిపారేశారు. "రాష్ట్రంలోని రైతు సేవా కేంద్రాల్లో యూరియా బస్తాపై ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేయలేదు" అని మంత్రి స్పష్టం చేశారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసి, అవినీతిమయం చేశారని తెలుగుదేశం శ్రేణులు ఎదురుదాడి చేస్తున్నాయి. మొత్తంమీద, యూరియా కొరత అంశం రైతుల సమస్యగా కంటే, అధికార, విపక్షాల మధ్య రాజకీయ విమర్శలకు అస్త్రంగా మారింది. ఈ వివాదం రానున్న రోజుల్లో మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది. ఐదేళ్ల పాలనలో రైతులను నిండా ముంచి, రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఇప్పుడు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యూరియా కొరత, అవినీతి అంటూ జగన్ చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధాలని, ఆయనకు కనీస అవగాహన కూడా లేదని మండిపడ్డారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు.

యూరియాపై అబద్ధాల ప్రచారం

యూరియా కొరతపై జగన్ చేస్తున్నది దుష్ప్రచారమని అచ్చెన్నాయుడు కొట్టిపారేశారు. "రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, మేము ముందుజాగ్రత్తగా 7.19 లక్షల మెట్రిక్ టన్నులు సిద్ధం చేశాం. ఇప్పటికే 6.41 లక్షల టన్నులు రైతులకు పంపిణీ చేశాం. మరో 78 వేల టన్నులు నిల్వ ఉంది. ఈ నెల 22 నాటికి అదనంగా 55 వేల టన్నులు రానుంది" అని లెక్కలతో సహా వివరించారు. కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు, మరికొన్ని చోట్ల ముందుగా వర్షాలు పడటంతో యూరియాకు తాత్కాలికంగా డిమాండ్ పెరిగిందే తప్ప, కొరత సృష్టించలేదని స్పష్టం చేశారు. యూరియా సరఫరాలో రూ.250 కోట్ల అవినీతి జరిగిందని జగన్ ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందని, రైతులకిచ్చే సబ్సిడీపై ఎవరైనా అవినీతి చేస్తారా అని ప్రశ్నించారు.

అన్నింటా విఫలమయ్యారు

గత ఐదేళ్లలో జగన్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నాశనమైందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. "జగన్ హయాంలో మామిడి, ఉల్లి, టమాటా ధరలు పడిపోతే కనీసం ఒక్క కాయ కూడా కొనలేదు. మేము అధికారంలోకి వచ్చాక మిర్చి నుంచి కొబ్బరి వరకు అన్ని పంటలకు మద్దతు ధర ఇచ్చి ఆదుకుంటున్నాం" అని తెలిపారు.

వైద్య కళాశాలలకు పునాదులు వేసి వదిలేసిన జగన్, ఇప్పుడు వాటిని పీపీపీ పద్ధతిలో పూర్తి చేస్తుంటే అడ్డుకుంటానని బెదిరించడం దారుణమన్నారు. ప్రజలు 11 సీట్లతో ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా, ఆ తీర్పును గౌరవించకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని అసెంబ్లీకి రానని చెప్పడం సిగ్గుచేటన్నారు.

# నక్సలైట్లందరూ సరెండర్ అవ్వాలి

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది నక్సలైట్లు మరణించడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సీఆర్‌పీఎఫ్ కోబ్రా కమాండోలు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డీఆర్‌జీ దళాలను ఆయన అభినందించారు. ఈ జాయింట్ ఆపరేషన్‌లో రూ. కోటి రివార్డు ఉన్న నక్సలైట్ కమాండర్ బాలాకృష్ణ అలియాస్ మనోజ్‌ను కూడా హతమార్చామని ఆయన తెలిపారు. ఈ విజయం భద్రతా బలగాల సమన్వయానికి నిదర్శనమని అమిత్ షా పేర్కొన్నారు. ఈ ఎన్‌కౌంటర్ నక్సలైట్లకు ఒక గట్టి హెచ్చరిక అని ఆయన అన్నారు.

లొంగిపోవాలని అల్టిమేటం

మిగిలిన నక్సలైట్లందరూ వీలైనంత త్వరగా లొంగిపోవాలని అమిత్ షా అల్టిమేటం జారీ చేశారు. నక్సలిజం వల్ల దేశానికి, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తీవ్ర నష్టం జరుగుతోందని ఆయన తెలిపారు. ఎవరైతే లొంగిపోతారో వారికి ప్రభుత్వ పునరావాస పథకాలు వర్తిస్తాయని, సాధారణ జీవితం గడిపే అవకాశం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. లొంగిపోకుండా హింసను కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

మార్చి 31లోపు ఏరివేత

మార్చి 31వ తేదీలోపు దేశంలో 'రెడ్ టెర్రర్' (నక్సలిజం)ను పూర్తిగా ఏరివేస్తామని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. గతంలో కంటే ఇప్పుడు భద్రతా బలగాలు మరింత బలంగా, సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నక్సలైట్ల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని ఈ ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. ఇంటి శ్లాబ్ ఎక్కడి వరకు వచ్చింది..అధికారులు మీకు సహకరిస్తున్నారా'అంటూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. గురువారం మంత్రి హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ కాల్ సెంటర్, హెల్ప్‌డెస్క్, ఇందిరమ్మ ఇళ్ల కాల్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులతో ఫోన్‌లో మాట్లాడారు. ముందుగా వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం లబ్ధిదారుతో మాట్లాడారు. 'బేస్‌మెంట్ వరకు మా ఇల్లు పూర్తయింది. కానీ ఇంకా బిల్లు రాలేదు'అని ఆమె చెప్పారు. దీనికి మంత్రి స్పందిస్తూ బేస్‌మెంట్ పూర్తయి ఎన్ని రోజులైంది, దాని ఫొటోలు అప్‌లోడ్ చేశారా అని అడిగారు. అప్పుడు అక్కడే ఆధార్ నంబర్‌తో అన్నీ పరిశీలించారు. రూ.లక్ష వచ్చే సోమవారం మీ బ్యాంక్ అకౌంట్‌లో పడతాయని పొంగులేటి చెప్పారు.

# యూరియా కోసం పోలీస్ స్టేషన్లో రైతులకు టోకెన్ల పంపిణీ..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల కేంద్రంలో యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడ్డ రైతులకు సొసైటీ గిడ్డంలో కాకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆధ్వర్యంలో సొసైటీ సిబ్బంది టోకెన్లను శనివారం పంపిణీ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోనే కాకుండా కామారెడ్డి జిల్లాలో యూరియా కొరత ఏర్పడింది. రైతులు ఒక్కొక్కరు శుక్రవారం రాత్రి నుండి మొదలుకొని శనివారం వరకు క్యూ లైన్ కట్టారు. క్యూ లైన్ లో చెప్పులు, ఇటుకలు, పాస్ బుక్కులు, రైతులు సైతం క్యూ లైన్ కట్టి పడి కాపులు కాశారు. రైతులకు తక్కువ సంఖ్యలో యూరియా బస్తాలు రావడంతో రైతులు ఇబ్బందులకు గురైనారు. అత్యధికంగా రైతులు యూరియా పంపిణీ వద్దకు రావడంతో యూరియా పంపిణీలో జాప్యం జరిగింది. గత కొన్ని రోజులుగా యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు ఉద్వేగం, యూరియా దొరుకుతుందా అని తీవ్ర ఆవేదనకు గురైనారు. రైతులు నుండి అలజడి రేగింది. దీంతో బిబిపేట్ ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి రైతులను స్టేషన్ కు తరలించారు. స్టేషన్ ఆవరణలో రైతులకు క్యూ లైన్ లో సొసైటీ సిబ్బందితో పోలీసులు టోకెన్లు అందజేశారు. గతంలో ఎప్పుడు జరగని విధంగా పోలీస్ స్టేషన్లో టోకెన్లు పంపిణీ పై రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. పోలీస్ ల పహారలో టోకెన్ల పంపిణీ పై యూరియా పంపిణి లో నెలకొన్న సమస్యలను ఎత్తి చూపుతుంది.

# ఎన్సిసి అధికారికి పదోన్నతి...







**ఆలేరు సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ కు పదోన్నతి లభించింది. గత సంవత్సరం నాగపూర్ లోని అధికారుల శిక్షణ అకాడమీలో ఆయన కఠినమైన శిక్షణ కోర్సులు పూర్తిచేసి, పదోన్నతికి ఎంపికయ్యారు. వరంగల్ మామునూర్ పోలీస్ శిక్షణ కళాశాలలో ఏక్ భారత్, శ్రేష్ట భారత్ శిబిరంలో ఉన్న ఆయనకు శిబిరం డిప్యూటీ కమాండెంట్ కర్నూల్ ఎస్ఎస్ రామదురై, అడ్మినిస్ట్రేషన్ అధికారి నెట్ కల్నల్ రవి సునారే లు శుక్రవారం నాడు శర్మని జరిపి భుజాలపై ర్యాంకులను తొలగించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ 2017 నుండి ఆలేరులో ఎన్సీసీని విజయవంతంగా నిర్వహిస్తున్నానని అన్నారు. ఎన్సిసి ద్వారా ఎంతో క్రమశిక్షణ గల విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఎన్సిసి ద్వారా విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఫస్ట్ అధికారిగా పదోన్నతి పొందిన వెంకటేష్ను శిబిరంలోని ఎన్సిసి అధికారులు కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ఫస్ట్ ఆఫీసర్లు గణేష్, రాధాకృష్ణ, సెకండ్ ఆఫీసర్ అంజి, కార్డు ఆఫీసర్ రవి, కార్యాలయ సూపర్డెంట్ అరుణ, దత్తు కుమారస్వామి, మహేష్, సతీష్, ఆర్మీ అధికారులు సుబేదార్ మేజర్ జయరాం సింగ్, బెటాలియన్ హవల్దార్ మేజర్ సందీప్ పాటిల్, సంతోష్ పవర్, శిక్షణ జేసీవో అజిత్ కదం, దీపక్, చౌరాసియా, ప్రవీణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు....

# పలువురిని పరామర్శించిన కే హెచ్ ఆర్ ఫౌండేషన్





**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండలంలోని రాయిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పంజాల సుమతి శ్రీనివాస్ కుమారుడు వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కెహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి శనివారం నాడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆత్మకూర్ ఎం మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లాల బుచ్చిరెడ్డి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న ఆయన వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కూరెళ్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, ఆత్మకూర్ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత, ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కంబోజు భాను ప్రకాష్, సింగిల్ విండో డైరెక్టర్ పుట్ట నర్సిరెడ్డి, గాజుల సిద్ధిరాములు, పరకాల రాములు, బెజ్జర బోయిన సత్యనారాయణ, జెట్ట మహేష్, లోడి ప్రదీప్, కూరెళ్ళ మణికుమార్, పురుషోత్తం రెడ్డి, దేవేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పల్సం శ్రీరాములు, దయాకర్, కొప్పుల ప్రకాష్, సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల మల్లేష్, నరేష్, అనిల్, చిత్తరంజన్, తదితరులు పాల్గొన్నారు....

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్





**ఆలేరు సెప్టెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేటకు చెందిన కూళ్ల బీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బీరయ్య నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వలేపు ఉప్పలయ్య కుమారుడు క్రాంతి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, ముఖానికి శాస్త్ర చికిత్స తీసుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న, కాంగ్రెస్ నాయకులు క్రాంతి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు మల్లెల శ్రీకాంత్, జట్ట సిద్ధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్, అంగడి ఆంజనేయులు, కూళ్ల సిద్ధులు, వట్టిపల్లి సిద్ది మల్లయ్య, కూళ్ళ సిద్దులు, వట్టిపల్లి సిద్దిరాజు, కూళ్ళ బిక్షపతి, వట్టిపల్లి లక్ష్మణ్, కూళ్ల జహంగీర్, చంద్రశేఖర్, కాసుల భాస్కర్, యువజన కాంగ్రెస్ వార్డు అధ్యక్షులు పర్ష నరేష్, నాయకులు ఊత పవన్, నీలం కార్తీక్, తదితరులు పాల్గొన్నారు...

# నేడు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ పర్యటన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదివారం పర్యటన షెడ్యూల్ విడుదల చేశారు. 14న ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి మండలాల్లోనీ సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపారు.

# కుల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నేటి యువత పోరాడాలి



కుల, మతాల ఉచ్చులో పడొద్దు....

**మోటకొండూర్ సెప్టెంబర్ 13. (అఖండ భూమి న్యూస్):** మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ శ్రేణులు పోరాడాలని సిపిఎం జిల్లా నాయకులు బోలగాని జయరాములు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, మోటకొండూర్ మండల సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్డే పోయిన మహేందర్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న కుల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా యువ నాయకులు పనిచేస్తూ, ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ మతోన్మాద ఎజెండాతో దేశంలో అనేక అల్లర్లు సృష్టిస్తుందని ఆరోపించారు. మణిపూర్లో మరణ హోమం జరిగిన మౌనమునిల ప్రధానమంత్రి నిద్రపోతున్నారని చలోక్తులు విసిరారు. సామాజిక అరచేవేతలు, వివక్షను దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులు, క్రిస్టియన్ లో, మైనార్టీలపై దాడులు నిత్యం జరగడమే అందుకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దురహంకార హత్య జరుగుతున్నాయని చెప్పారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన దేశంలో కుల, మత ఉచ్చులో నేటి యువత చిక్కకుండా చూడాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, నాయకులు చిన్నబత్తిని రోమన్, వంగపల్లి సాయిలు, బైరపాక సర్వయ్య, చెరుకు అనిల్, చీరాల ఉపేందర్, కొల్లూరి నాగరాజు, దూడల శ్రీను, ఆడెపు స్వామి, తదితరులు పాల్గొన్నారు...

# చిత్రంలో ఉన్నది ఒక హెచ్చరిక, సైబర్ సెక్యూరిటీ (సైబర్ భద్రత) గురించి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మనం ఇంటర్నెట్‌లో షేర్ చేసే సమాచారం. వ్యక్తిగత డేటా ఎలా మనకు తెలియకుండానే ఉపయోగించబడుతుంది అనే దాని గురించి ఇది వివరిస్తుంది. %ూా×% సహాయంతో మీ ఫోటోలు మరియు వీడియోల నుండి మీ డిజిటల్ రూపాన్ని (%ంఅస్త్రఖ్ఖుశ్రీ ఖజఖ్ఖుతీ%) సృష్టించవచ్చు.: ఈ డిజిటల్ అవతార్‌ను మీ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులను మోసం చేయడానికి లేదా ఆర్థిక లావాదేవీలు చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. దీనినే గుర్తింపు దొంగతనం (%అంవత్ఙ్ఎ ్ష్ట్రవట్%) అంటారు మోసగాళ్లు ఆ డిజిటల్ రూపాన్ని వాణిజ్య ప్రకటనలకు, అసాంఘిక కార్యకలాపాలకు లేదా ఇతర నేరాలకు ఉపయోగించుకునే అవకాశం ఉంది.

**ముఖ్య విషయాలు:** ?మీ ముఖం మాత్రమే కాదు, మీ శరీరం అద్దె: మీ ముఖం , శరీరం యొక్క డిజిటల్ రూపాలు (డిజిటల్ అవతార్స్) తయారు చేసి, వాటిని వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తారు.

**వ్యక్తిగత డేటా భద్రత:** మీ పేరు, ఫోటోలు, చిరునామా, ఆస్తులు, ఇతర వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం కావచ్చు.

**(కృత్రిమ మేధస్సు) ఉపయోగం:** కృత్రిమ మేధస్సుని ఉపయోగించి మీ డిజిటల్ రూపాలను తయారు చేస్తారు. వీటితో మీకు తెలియకుండానే డ్రగ్స్ అమ్మే వాళ్లు, లేదా అసాంఘిక కార్యకలాపాలు చేసే వాళ్లు కూడా మీ రూపాన్ని వాడుకోవచ్చు.

**హెచ్చరిక :** ఈ ప్రపంచం మొత్తం మాయలాంటిది. ఇక్కడ డేటాను నమ్మడం చాలా ప్రమాదకరం. మీ వ్యక్తిగత సమాచారం పంచుకునే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవడం మంచిది. ?ఈ పోస్ట్ సారాంశం ఏమిటంటే, ఇంటర్నెట్‌లో మనం చాలా అప్రమత్తంగా ఉండాలి. మన వ్యక్తిగత డేటాను జాగ్రత్తగా చూసుకోవాలి.



# మహిళా సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) పనిచేస్తుంది



## విస్తృత సమావేశంలో వక్తలు

**అమలాపురం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా )డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డివిజన్ ముఖ్య బాధ్యుల సమావేశం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ ఆర్ .సుశీల అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఐద్వా జిల్లా బాధ్యురాలు కామ్రేడ్ డి ఆదిలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా) అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. మహిళలపై వేధింపులు గృహహింస విద్యార్థును ల పై వేధింపు లాంటి సమస్యలతో నేటి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటి పరిష్కారానికి స్త్రీ సమానత్వం మహిళలపై అత్యాచారాలు వేధింపులు అరికట్టాలని స్థానిక సంస్థల పరిష్కారం చేయాలని ఐద్వా అనేక సంవత్సరాలుగా పోరాడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . నేటి యువత మత్తు పదార్థాలు గంజాయి మద్యం లాంటి వాటికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వీటిపై అగ అవగాహన కార్యక్రమాలు ఐద్వా నిరంతర నిర్వహిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.మహిళలు పై వేధింపులతో పాటు వివిధ రంగాల్లో ఉద్యోగులు ఉపాధ్యాయులు స్కీంవర్కర్లు శ్రామిక మహిళా సమస్యలపై కూడా ఐద్వా కృషిని కొనసాగించాలని సందర్భంగా పిలుపు నిచ్చారు .జిల్లాలో ఐద్వా మహిళా సంఘం అభివృద్ధి కృషి చేయాలని పిలుపు నిచ్చారు సంగ సభ్యత్వం స్థానిక కమిటీలు నిర్మాణం స్థానిక సమస్యలపై కృషిని కొనసాగించాలని అనంతరం జిల్లా మహాసభలు నిర్వహించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి దైవ కృప కే బేబీగంగ రత్నం బి ఎస్తేరు రాణి సుబ్బలక్ష్మి పి అమూల్య .హైమావతి.. ఉమా సత్యవాణి మణిమాల మరియమ్మ తులసి గౌరీ విజయలక్ష్మి పూర్ణిమా తదితరులు పాల్గొన్నారు.

# అంకంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ముద్రగడ గిరిబాబు





**రౌతులపూడి సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం ములగ పూడి గ్రామానికి చెందిన అంకంరెడ్డి సతీష్ సోదరుడు రామకృష్ణ అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గిరిబాబు మాట్లాడుతూ అంకంరెడ్డి సతీష్,రామకృష్ణ తో మా కుటుంబానికి దశాబ్దాలు కాలం నుండి ఎంతో అనుబంధం ఉందని రామకృష్ణ మృతి తీరని లోటు అని గిరి బాబు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

# సరుగుడు లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప టెం రాజబాబు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల సరుగుడు గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుపు రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీలో భాగంగా నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పట్టేం రాజబాబు ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ మహిళలకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని సంవత్సరానికి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం చేపట్టిందని ఇల్లు లేని నిరుపేదలకు మహిళల పేరిట ఇండ్ల స్థలములు మంజూరు చేయడానికి సన్నద్ధం అవుతుందని అందులో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డులు మహిళల పేరిట పంపిణీ చేయడం జరిగిందని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సరుగుడు గ్రామ సర్పంచ్ గొల్లపల్లి గంగరాజు ఉపసర్పంచ్ బండి శివరామకృష్ణ తెలుగుదేశం పార్టీ సరుగుడు గ్రామ అధ్యక్షులు ఎనుముల సతీష్ అనే చిన్న గంగాధర రాంబాబు వీఆర్వో హరిబాబు గ్రామ ప్రజలు మహిళలు అతిక సంఖ్యలో పాల్గొన్నారు

# జొన్నాడ మాజీ ఎంపీటీసీ తాడి నాగ మోహన్ రెడ్డి ఆకస్మిక మృతి



**ఆలమూరు,సెప్టెంబర్ 13(అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని జొన్నాడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు తాడి నాగ మోహన్ రెడ్డి(62) శనివారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. ఈయనకు భార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు. ఈయన మృతికి పలువురు సంతాపం తెలిపి,వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మైనర్ బాలిక బలాన్మరణం కేసు లో న్యాయ విచారణ జరిపించాలి

## దళిత, బహుజన, మహిళా శక్తి కన్వీనర్ : కొంకి రాజామణి



**అల్లవరం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అల్లవరం మండలం దేవగుప్తం గ్రామం నల్ల గుంట గ్రామానికి చెందిన బండి ప్రణతి (16 ) మైనర్ బాలిక బాలాన్మరణానికి కారణం ఐన నిందితుడు పలివెల వెంకటేష్ అలియాస్ మున్నా ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన మహిళా శక్తి కన్వీనర్ కొంకి రాజామణి డిమాండ్ చేసారు! ఈ రోజు దేవగుప్తం గ్రామంలో పర్యటించి, బాలిక కుటుంభం ను పరామర్శించి నిజ నిర్ధారణ చేసారు!తన కుమార్తెను నిందితుడు మాయమాటలు చెప్పి లొంగదీసుకుని తన కుమార్తెను శరీరక, మానసిక హింసలకు గురిచేసాడని బాలిక తల్లి కన్నీళ్లు పెట్టుకున్నారు!తన కుమార్తెను బ్లాక్ మెయిల్ చేసి ప్రాణాలు తీసుకునేంతగా వేదించి, వేధించి చివరకు బలాన్మారణానికి కారణం అయ్యాడని బాలిక తల్లి డిబిఎంసి సంఘం సభ్యులకు చెప్పారు!నిందితుడు పథకం ప్రకారమే మైనర్ బాలికను చనిపోయేలా చేసాడని!భర్త చనిపోతే ముగ్గురు పిల్లల్ని పోషిస్తూ పెద్దవాళ్ళను చేయడం సవాల్ తో కూడుకున్న విషయం అన్నారు!నిందితుడుకి సహకరించిన వారిని కూడా అరెస్ట్ చేయాలన్నారు! ప్రభుత్వం బాలిక కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలన్నారు!గ్రామస్థాయిలో వున్న మైనర్ బాలికలకు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు!కేసును పోలీసులు నిష్ పక్షపాతంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు!ఈ కార్యక్రమంలో భూపతి ప్రమీల, అంబటి లక్ష్మీ, కడలి లక్ష్మీ, ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు!

# పశువుల ఆరోగ్యం కోసం అందరూ ముందుకు రావాలి: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## గాలికుంటి వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ



**గోకవరం, సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం లో పశువుల ఆరోగ్యం, పాడి రైతుల అభివృద్ధి కోసం గాలికుంటి (ఎఫ్.ఎం.డి) వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గోకవరం మండలం కృష్ణునిపాలెం గోపికృష్ణ ఫంక్షన్ హాల్ ఆవరణలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద గాలికుంటి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. గోకవరం పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే నెహ్రూ ఈనెల 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు ఇంటింటికీ వెళ్లి పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని, పశువులను గాలికుంటి వ్యాధి నుండి రక్షించుకోవాలంటే రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతుల ఆర్థిక స్థిరత్వం సాధ్యమని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, మాజీ జడ్పిటిసి సభ్యుడు పాలూరి బోసు బాబు, టిడిపి నాయకులు పోసిన ప్రసాద్, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రాము, మల్లవరం ఎంపీటీసీ మరిసే అప్పారావు, యర్రంపాలెం పశువైద్యశాల డాక్టర్ అన్నపూర్ణ నాయుడు, కామరాజుపేట ఏ హెచ్ ఏ సురేష్, గుమ్మల్లదొడ్డి ఏ హెచ్ ఏ వీరబాబు తదితరులు పాల్గొన్నారు. వెటర్నరీ సిబ్బంది మొత్తం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నరసయ్యను సన్మానించిన బిజెపి నేతలు...





**ఆలేరు సెప్టెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ఆయన నివాసంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తోలుపునూరి రమేష్ గౌడ్, కట్టుకూరి శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

## ఆపదలో వున్నవారికి చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆపన్న హస్తం

### జాటోత్ డేవిడ్ రాజు

### చార్లెట్ హెూం సూర్యాపేట వ్యవస్థాపక అధ్యక్షులు



**సూర్యాపేట, సెప్టెంబర్ 13,(అఖండ బూమి న్యూస్)** :స్థానిక పాలకీడు మండలం కేంద్రం మీగడం పాడు తండా గ్రామం లో ఇటీవల కాలంలో భూక్యా కరుణాకర్(45) గుర్తు తెలియని మోటార్ వాహనం తన కుమారుడు సొలొమోను(18) రూపావత్ ప్రేమ్ కుమార్(32) వాహనం ను రాత్రి సమయంలో యాక్సిడెంట్ అయ్యి తీవ్రంగా గాయలపలై రెండు పక్క టెముకలు విరిగినాయి, ఆలాగే ఎడమ చేతి గూడా విరిగిపోగా చాలా డబ్బులు ఖర్చు అయ్యి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా విషయం తెలుసుకున్న చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు వారి కుటుంబనికి నెలకు సరిపోను నిత్యావసర సరుకులతో పాటు కొంత ఆర్థిక సహాయం ను అందించినారు. ఈ కార్యక్రమం లో ముల్లంగి జాకబ్ రాజు,దుర్గం ప్రభాకర్, పాతకోటి దేవదానం, బానోత్ చందు, భూక్యా సోమల్లీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన : పున్న కైలాస్



**హైదరాబాద్ సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్, లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ, కామారెడ్డిలో జరగబోవు బీసీ గర్జనలో బలహీన వర్గాలకు తగు న్యాయం చేయడానికి ముఖ్య ఉద్దేశమని అన్నారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో కష్టపడ్డ వారికి తగు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించిన సంక్షేమ అధికారి



**చండూరు మండలం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలో చండూరు మండల కేంద్రానికి చెందిన షెడ్యూల్ కులముల బాలికల వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో ఈరోజు అనగా శనివారం ఉదయం 11 గంటల సమయంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో వసతి గృహ సంక్షేమ అధికారి డి రమ్యశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భవిష్యత్తు తల్లిదండ్రులు ఆలోచించాలని అదేవిధంగా రోజువారీగా పెడుతున్న మెను గురించి వివరణ ఇవ్వడం జరిగింది అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ వసతి గృహంలో కల్పించే సౌకర్యాలు మరియు పరిశుభ్రత అంశాలపై చాలా సంతోషపడ్డారు...

# సొంత ఖర్చు తో పేదోళ్ల విద్య కు పెద్దపీఠ వేస్తున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు మండలం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు శాసన సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు.. ఈ కార్యక్రమంలో గ్రామీణ సమస్యలే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పైన విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి తెలుసుకునేవారు...నెలన్నర క్రితం మునుగోడు మండలం పలివెల గ్రామంలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారికి బెంచీలు సరిగా లేవని విద్యార్థులు రాజగోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకొచ్చారు... త్వరలోనే కొత్త బెంచీలు ఏర్పాటు చేస్తానని ఆ నిమిషమే హామీ ఇచ్చారు..విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చిన హామీ ప్రకారం తన సొంత ఖర్చు ( 7 లక్షల రూపాయల వ్యయం ) తో పలివెల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు సరిపడా 110 బెంచీలను




ప్రత్యేకంగా తయారు చేయించి పాఠశాలలకు ఇచ్చారు..కార్పొరేట్ పాఠశాలలో ఏ విధమైన డెస్క్ బెంచీలు ఉంటాయో వాటికి ఏ మాత్రం తీసిపోకుండా నాణ్యతలో రాజీ పడకుండా ప్రతి తరగతి గదికి డెస్క్ బెంచీలు అందచేశారు..గతంలో తమ పాఠ్యపుస్తకాలను ఎక్కడపడితే అక్కడ వేయాల్సి వచ్చేదని డెస్క్ బెంచీలు ఎమ్మెల్యే సార్ గారు ఇచ్చిన తర్వాత కూర్చున్న ప్లేస్ లోనే పాఠ్యపుస్తకాలను కూడా దాచుకునేలా బెంచిలు ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు మురిసిపోతున్నారు.. విద్యార్థిని విద్యార్థులు కొత్తగా ఏర్పాటు చేసిన డెస్క్ బెంచ్ లపై క్రమశిక్షణతో కూర్చొని శ్రద్ధతో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వింటూ సంతోషపడుతున్నారు... రాజగోపాల్ రెడ్డి గారు తన సొంత ఖర్చుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న తీరును చూసి గ్రామస్తులు కృతజ్ఞతలు చెబుతున్నారు..

## శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీనీ సన్మానించిన



బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్.

**రంగారెడ్డి సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ%శీ% శనివారం బేరి రామచంద్ర యాదవ్ ఘనంగా శాలువాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మిత్ర బృందం కూడా శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా మారోజు ప్రభాకర్ చారి ఉపాధ్యక్షులుగా అంబిడి రఘు చారి ప్రధాన కార్యదర్శిగా పవిత్ర



ఆంజనేయులు చారి ఆర్గనైజింగ్ సెక్రటరీగా బసవపురం నరేంద్ర చారి కోశాధికారిగా పసుమాముల శ్రీధర చారి గౌరవ సలహాదారుగా వలబోజు మాణిక్య చారి సలహాదారుగా గోవిందా చారి కార్యవర్గంలో వలబోజు రవి కాంతా చారి పిడిశెట్టి వేణుగోపాల్ వలబోజు శ్రీకాంత్ చారి సుంకోజ్ సంతోష్ చారి నడిమింటి యాదగిరిలను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీఐకి వేదిక అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్ ఆహ్వానం మేరకు పాల్గొని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి తన పూర్తి మద్దతు తెలియజేస్తూ బీసీ ఐక్యవేదికలోకి మీరు కూడా మిత్ర బృందంగా ఏర్పాటు కొరకు పరస్పర సహకారం కొరకు మాతో పాటు పనిచేయాలని మీ ప్రతి సమస్యలో మేముంటామని చిన్న చిన్న సమస్యలను మీ కార్యవర్గం పరిష్కరించాలని పేర్కొనడం జరిగింది, మొత్తంగా మన తెలంగాణ రాష్ట్రంలో బీసీలవి బానిస బతుకులైన ఆంగ్లేయులు నిజాం రాజులు అదేవిధంగా ఆంధ్ర పెద్దలు అగ్రవర్ణాల వారు మనల్ని దోచుకుని బానిసలుగానే ఉంచుతున్నారు, కాబట్టి మీరందరూ సహకరించి బీసీ ఐక్యవేదిక అన్ని కులాలు అన్ని సంఘాలు మనమందరం కలిసి పోరాటం చేసి రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు పోదామని అధికారం అన్ని సమస్యలకు ఒక మాస్టర్ కి అని తెలియజేస్తూ మనమందరం కలిసి పనిచేద్దామని చెప్పడం జరిగింది ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులతో పాటు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కె సాయన్న ముదిరాజ్ శేరి లింగంపల్లి బాపునగర్ గోపి నగర్ అధ్యక్షులు హరి అభిమానంగా యన్ రెడ్డి కుశాల్ రెడ్డి రఘు చారి. ఉపాధ్యక్షుడు, కృష్ణ చారి, బాల్రాజ్ యాదవ్, రఘు యాదవ్, రాఘవేందర్,, గోపిచారి, అభిమానులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు

# ఇకపై తెలంగాణలో వాహనాలకు ఇవి తప్పనిసరి టూవీలర్లు, సెవెన్ సీటర్లు సైతం: కొత్త గైడ్ లైన్స్



**రంగారెడ్డి సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రాత్రివేళ రహదారి భద్రతను పెంపొందించడానికి, వాహనాల విజిబిలిటీని మరింత మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. 2024లో తెలంగాణలో 25,986 రోడ్డు ప్రమాదాలు జరిగాయి,ఇందులో 7,949 మంది మరణించగా, 23,658 మంది గాయపడ్డారు. దేశవ్యాప్తంగా జరిగిన ప్రమాదాల సంఖ్యలో తెలంగాణ 8వ స్థానంలో ఉంది. అలాగే మరణాల సంఖ్యలో 10వ స్థానంలో నిలిచింది.దీన్ని నివారించడానికి తాజాగా కఠిన మార్గదర్శకాలను ఇచ్చింది. ఈ మేరకు రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్కువ విజిబిలిటీ ఉన్న పరిస్థితుల్లో నిలిపి ఉంచిన/ నెమ్మదిగా కదులుతున్న వాహనాల వల్ల జరుగుతున్న ప్రమాదాలను అరికట్టడానికి, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. వీటిని ఖచ్చితంగా వాహనదారులు పాటించాల్సి ఉంటుంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం- ఏఐఎస్ 057, 090,



089 ప్రమాణాలకు అనుగుణంగా వాహనాలకు రిఫ్లెక్టర్లు, రిఫ్లెక్టివ్ టేపులు, వెనుక మార్కింగ్ ప్లేట్‌లను అమర్చడం తప్పనిసరి. ఈ నిబంధనలు టూవీలర్లు, ఈ-రిక్షాలు, ఈ-కార్ట్‌లతో అన్ని రకాల త్రీ వీలర్లు, గూడ్స్ వాహనాలు, సెవెన్ సీటర్లు, కమర్షియల్ వాణిజ్య క్యాబ్‌లు, ఆటోరిక్షాలు, బస్సులు, మ్యాక్సీ క్యాబ్‌లు, 8ం సీట్లు ఉన్న ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు ట్రాక్టర్లు, ట్రైలర్లు, పవర్ టిల్లర్లు, నిర్మాణ కార్యకలాపాలకు సంబంధించిన వాహనాలు, మాడ్యులర్ హైడ్రాలిక్ ట్రైలర్లు కూడా ఈ మార్గదర్శకాల పరిధిలోకి వస్తాయి. ఈ నిబంధనలను పాటించని పక్షంలో వాహన రిజిస్ట్రేషన్ లేదా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ రెన్యూవల్ చేయరు. ఫిట్ నెస్ సర్టిఫికెట్లను ఆర్టీఓ అధికారులు నిర్ద్వందంగా నిరాకరిస్తారు.నకిలీ లేదా నాసిరకం రిఫ్లెక్టివ్ టేప్స్ లేదా దాని సంబంధిత వస్తువుల వినియోగాన్ని అడ్డుకోవడానికి రవాణా శాఖ క్యూఆర్ కోడ్ ను ప్రవేశపెట్టింది. క్యూఆర్ కోడ్ ఆధారిత మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ను అమలు చేయనుంది. ఈ వ్యవస్థ ద్వారా రిజిస్టర్డ్ రిఫ్లెక్టివ్ టేపులు, వాహనాల వెనుక మార్కింగ్ ప్లేట్లను తప్పనిసరిగా అమర్చాలి. అలాంటి వాహనాలక మాత్రమే రిజిస్ట్రేషన్ లేదా ఫిట్ నెస్ రెన్యూవల్ కు అనుమతి ఇస్తారు. ఫ్యాక్టరీ నుండి అమర్చిన టేపులతో కూడిన పూర్తిగా నిర్మితమైన వాహనాలకు ఈ నిబంధనల నుండి మినహాయింపు ఉంది. సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ లోని 126 నిబంధన ప్రకారం టెస్టింగ్ ఏజెన్సీలు ఆమోదించిన తయారీదారులను రవాణా కమిషనర్ ఖరారు చేస్తారు. విదేశాల్లో తయారైన టేప్ లను వినియోగించడానికీ కొన్ని నిబంధనలు విధించారు. అలాగే- వీటిని వినియోగించడానికి రిజిస్ట్రేషన్ ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. రిజిస్ట్రేషన్/ ఫిట్‌నెస్ సర్టిఫికేట్లను రెన్యూవల్ చేయడానికి ముందు ఈ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా తనిఖీ చేయాల్సి ఉంటుంది. లిస్టెడ్ కంపెనీలు తయారు చేసిన క్యూఆర్ కోడ్ లను మాత్రమే వాహనదారులు వినియోగించాల్సి ఉంటుంది. %ు=% కోడ్‌తో కూడిన నిర్దేశిత ఫార్మాట్‌లో జారీ చేసిన ఇన్‌స్టాలేషన్ సర్టిఫికేట్‌లు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. సంబంధిత మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి.. అవి నకిలీవి కావని నిర్ధారించిన తర్వాతే రిజిస్ట్రేషన్/ ఫిట్‌నెస్ సర్టిఫికేట్లను రెన్యూవల్ చేస్తారు.ఏఐఎస్ 090 లేదా ఏఐఎస్ 089 ప్రమాణాలను ఉల్లంఘించి రిఫ్లెక్టివ్ టేపులు, వెనుక మార్కింగ్ ప్లేట్‌లను ఉత్పత్తి చేసిన లేదా నకిలీ టేపులను సరఫరా చేసిన తయారీదారుల బ్యాంక్ గ్యారంటీ మొత్తాన్ని అధికారులు జప్తు చేస్తారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన : పున్న కైలాస్

**హైదరాబాద్ సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్, లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ, కామారెడ్డిలో జరగబోవు బీసీ గర్జనలో బలహీన వర్గాలకు తగు న్యాయం చేయడానికి ముఖ్య ఉద్దేశమని అన్నారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో కష్టపడ్డ వారికి తగు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.



## రాజమండ్రి కి దగ్గరగా ఆలమూరు మండలం గారపాటి శ్రీనివాస్



**ఆలమూరు,సెప్టెంబర్ 13(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ నుండి రాజమండ్రి కలెక్టర్ కార్యాలయానికి 22.కిలోమీటర్లు దూరం ఉండగా అదే ఆలమూరు మండలం ఒక్కటి అమలాపురం కలెక్టర్ కార్యాలయానికి రెండు ఇంతలు పైబడి దూరం ఉందని,అమలాపురం వెనకకి వెళ్లడం కంటే రాజమండ్రి ముందుకు వెళ్లడమే మంచిదని అందుకు ప్రభుత్వం ఆలోచించి ప్రజల అభిప్రాయాలు నాయకుల అభిప్రాయాలు సేకరించి మండల నియోజకవర్గాల విభజన కార్యచరణ జరగాలని గారపాటి శ్రీనివాస్ తెలిపారు. మండపేట,ఆలమూరు,కపిలేశ్వరపురం మండలాలు గతంలో ఒక నియోజకవర్గంలో కూడా ఉండేవని,ఆలమూరు మండలం రాజమండ్రి వైపుకే ఉంటుంది గనుక ఈ ఒక్క మండల%శీ% గురించి అధికారులు నాయకులు మంత్రులు అందరూ కలిసి కూర్చుని నిర్ణయం తీసుకోవాలని శ్రీనివాస్ తెలియజేశారు.

## ఆలమూరు మండలాన్ని తూర్పు గోదావరి జిల్లా లో కలపాలి.

### వడ్డి దొరయ్యనాయుడు.



**ఆలమూరు,సెప్టెంబర్ 13(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలాన్ని తూర్పు గోదావరి జిల్లాలో కలపాలని ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామ నివాసి వడ్డి దొరయ్యనాయుడు కోరారు.ఇప్పుడు ఉన్న జిల్లా కేంద్రానికి అమలాపురం వెళ్ళాలంటే అరవై కిలో మీటర్ల దూరం వెళ్ళాలని ఇది మన మండల ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంటుందని,భౌగోళికంగా మన మండలం గోదావరి నదికి ఇవతల ఉన్నదని,పైగా మన మండల విద్యార్థులు చాలా మంది రాజమండ్రిలోనే ఉన్నత చదువులు చదువుతున్నారని,దీని వలన ఉద్యోగ అవకాశాలలో స్థానికత కోల్పోతారని,రైతులు కూడా జిల్లా కేంద్రానికి అమలాపురం వెళ్ళడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని మన మండలానికి కేవలం 20-25 కిలో మీటర్ల దూరం మాత్రమే ఉన్న రాజమండ్రి కేంద్రంగా ఉన్న తూర్పు గోదావరి జిల్లాలో ఆలమూరు మండలాన్ని కలపాలని దొరయ్యనాయుడు ప్రభుత్వాన్ని కోరారు.

## అమరవీరుల స్మారక పైలాన్ ఆవిష్కరణ లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె...



**ఆలేరు సెప్టెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** నల్లగొండ జిల్లా, శాలి గౌరారం మండలంలోని వల్లాల గ్రామంలో అమరవీరుల స్మారక పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అమరవీరుల త్యాగాలకు వెలకట్టలేమని అన్నారు. అమరవీరుల ఆశయాలను అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## మండల యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్లుగా హరీష్, సతీష్ ల నియామకం....

### హర్షం వ్యక్తం చేసిన మహేష్...





**ఆలేరు సెప్టెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండల యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్లుగా సొంటెం హరీష్, కోరుటూరి సతీష్ లు నియామకం కావడం ద్వారా మండలంలో యువజన కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండపల్లి మహేష్ చెప్పారు. శనివారం నాడు నూతనంగా నియమితులు ఆయన హరీష్, సతీష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న సేవ దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతన కోఆర్డినేటర్లుగా ఎన్నికైన హరీష్, సతీష్ లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమ నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు....

## ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్, ఎంపీలు....



**ఆలేరు సెప్టెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం చర్చించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు....

## చొప్పెల్ల తూర్పు వీధి రామాలయం వద్ద భారీ అన్నసమారాధన






**ఆలమూరు, సెప్టెంబరు 13 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో శనివారం తూర్పు వీధి రామాలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 8వేల మందికి భారీ అన్న సమారాధన చేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ దాతల సహకారంతో నవరాత్రి ఉత్సవాలు జరిపామని,అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా జరిగినదని,సహకరించిన అందరికి ధన్యవాదములు తెలియజేస్తున్నామని వారు అన్నారు.

# 15న కాంగ్రెస్ కామారెడ్డి సభ వాయిదా!



సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్): ఈనెల 15న కామారెడ్డి లో జరపతలపెట్టిన బహిరంగ సభ భారీ వర్ష సూచన కారణంగా వాయిదా వేసినట్లు గౌరవ టీపీసీసీ అధ్యక్షులు శ్రీ %మీుష్ట్రవంష్ట్ర Goud Bomma గారు తెలిపారు.15 సభ విజవంతం కోసం ఎంతో ఉత్సాహం తో శ్రమించిన కార్యకర్తల, పార్టీ శ్రేణుల కు కృతజ్ఞతలు తెలుపుతూ, తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని తర్వాత తెలియజేస్తాం, అని టీపీసీసీ అధ్యక్షులు తెలిపారు,పులిగిల్ల బాలయ్య టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్...

# అక్రమ ముందస్తు అరెస్టు సరైనది కాదు.

సిపిఐ మండల కార్యదర్శి. భీమనపల్లి రమేష్..



**గట్టుపల్ మండలం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** సెప్టెంబర్ 13వ తేదీన తెల్లవారుజామున గట్టుప్పల పోలీసులు వామపక్ష నాయకుల.ముందస్తు అరెస్టు చేయడం సరియైన విధానం కాదని. ఆర్ ఆర్ ఆర్ . అలైన్మెంట్ మార్చాలని నిన్న చౌటుప్పల మండల కేంద్రంలో భూములు ఇండ్లు నష్టపోయిన రైతులకు మద్దతుగా వామపక్షాలు చేసిన ధర్నా కార్యక్రమం దృష్టిలో పెట్టుకొని ఈరోజు తెల్లవారుజామున వామపక్ష నాయకులను నాతోపాటు సిపిఎం నాయకులు చాపల మారయ్య మరికొంత నాయకులను ముందస్తు అరెస్టు చేయడం మంచిది కాదని. అభివృద్ధి పేరుతో పేదల భూములను ప్రభుత్వం లాక్కోవద్దని భూములు కోల్పోతున్న రైతులను మార్కెట్ కంటే డబల్ రేటు నష్టపరిహారం చెల్లించాలని భూనిర్వాస్తులకు భూమికి భూమి ఇండ్లకు ఇండ్లు కట్టించి వారిని ఆదుకోవాలని నష్టపోయిన రైతులకు సరియైన న్యాయం జరగకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో వారికి న్యాయం జరిగే వరకూ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని వారన్నారు...

# పలు అభివృద్ధి కార్యక్రమాలకి శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ భూమిపూజ.



**యానం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యానాం శాసన సభ్యులు గొల్లపల్లి కనకాలపేట, మెట్టకూరు,గణపతి నగర్,గోపాల నగర్, మరియు గిరియాంపేట లలో ప్రజాభివృద్ధి పనులకు సుమారు 1,16,75000/ (కోటి పదహారు లక్షల డబ్బై ఐదు వేలు రూపాయల) తో రోడ్లు మరియు డ్రైయిన్ల నిర్మాణానికి శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ భూమిపూజ కార్యక్రమాలు చేయడం జరిగింది.సుమారు రెండు సంవత్సరాల కాలంపాటు కొంత మంది రాజకీయ నాయకులు అండ చూసుకుని ఒక అధికారి పనులు ప్రారంభించకుండా అడ్డుకోవడం జరిగిందని ఇప్పుడు నూతన పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఏ.ఎస్ చొరవతో ఈ పనులు ప్రారంభం జరిగాయని,ఆది ద్రావిడ సంక్షేమ శాఖ నిధులతో కూడా పలు అభివృద్ధి పనులకు త్వరలో పనులు మొదలుపెట్టనున్నారనగొల్లపల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ప్రజాపనుల శాఖఅధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు కుమార్, లక్ష్మి,ఆదిబాబు,చెల్లి గోపి,పలు గ్రామ పెద్దలు,నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జి.మాడుగుల పర్యటించిన గిడ్డి



**జి. మాడుగుల సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఉపాధ్యాయురాలిగా ఎంపిక అయ్యి బోన్ క్యాన్సర్ తో మృతి చెందిన మాత్యారస నాగజ్యోతి కుటుంబాని శనివారం పాడేరు టీడీపీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి పరామర్శించారు. శనివారం మండల కేంద్రానికి చేరుకున్న ఈశ్వరి నేరుగా నాగ జ్యోతితల్లి వద్దకు వెళ్లి ఆమెను పరామర్శించారు. మృతురాలి తండ్రి మాత్యారస మాత్యరాజు టీడీపీ కార్యకర్త గా ఉంటూ జి.మాడుగుల సర్పంచ్ సర్పంచ్ గా పనిచేశారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ భాషా వారోత్సవాలు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో హిందీ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా హిందీ భాష ప్రాచీనత, భవిష్యత్ అవకాశాలను వివ రించారు. వైస్ ప్రిన్సిపాల్ మహాలక్ష్మి విధ్యార్థులు అన్నీ భారతీయ భాషలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, హిందీ ద్వారా జాతీయ సమాక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందీ లెక్చరర్ ఎస్. సౌమిత్రి హిందీ భాష ప్రాధాన్యం, జాతీయ ఐక్యతలో దాని పాత్ర, విద్యార్థుల్లో హిందీపై ఆసక్తి పెంపొందించటం వంటి అంశాలపై తెలిపారు. వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

# గంజాయి వద్దు ప్రత్యామ్నాయ పంటలే ముద్దు

90 శాతం రాయితీ పై రాజ్మా విత్తనాలు పంపిణీ

జీసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్





**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మన్యంలో మహమ్మారి గంజాయి పంటలు వద్దు ప్రత్యామ్నాయ పంటలే ముద్దు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం వి వి ప్రసాద్ అన్నారు శనివారం మండలంలో చీకి పాలెం రైతు సేవ కేంద్రంలో ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ తో అందించే రాజ్మా ఇది విత్తనాలు ఎన్ వి ప్రసాద్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సబ్సిడీ రాజమ విత్తనాలు గిరిజన రైతాంగం సద్వినియోగం చేసుకొని సరైన సమయంలో విత్తనాలు వేయాలని రైతులకు సూచించారు. ఈ సమయంలో గంజాయి పంటలు వైపు మొగ్గుచూపుకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు గిరిజన జనం ఆసక్తి చూపాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలో 180 క్వింటాల విత్తనాలు సరఫరా కాగా 10 కేజీలు చెప్పున ఒక్కొక్క రైతుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోనిశెట్టి చంద్రరావు భూధరాళ్ల పంచాయతీ వార్డు మెంబర్ సాగిన చిరంజీవి వంతమర్రి నారాయణ బిజెపి నాయకులు కొర్ర త్రినాథ్ మండల వ్యవసాయ శాఖ అధికారి రాజకుమార్ సిబ్బంది రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి



**భువనగిరి సెప్టెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని అనాజిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ సోదరుడు నవీన్ యాదవ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి పైళ్ల శేఖర్ రెడ్డి శనివారం నాడు నవీన్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని మోసగించడమే జగన్ కు తెలిసిన పాలన: ప్రత్తిపాటి

అవకాశవాద, విధ్వంసకర రాజకీయాలకు ప్రతినిధి జగన్...

రాజధాని మహిళలు, రైతులే లక్ష్యంగా సాగించిన అమానుషాలకు జగన్ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

పీపీపీ విధానమంటే తనదోపిడీకి పనికొచ్చిన క్విడ్ ప్రోకో కాదని జగన్ గ్రహించాలి



**చిలకలూరిపేట సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** "వెయ్యి అబద్ధాలు.. లక్షమోసాలతో ప్రజల్ని మోసగించడమే జగన్ కు తెలిసిన పాలన. అలాంటి పాలనను ప్రజలు మరలా అనుభవించడానికి సిద్ధంగా లేరని వైసీపీ నేత సజ్జల గ్రహించాలి. గతంలో ప్రజారాజధాని అమరావతిపై విషం చిమ్మిన వైసీపీ నాయకత్వ పడగనీడలో ఉండటానికి రాజధానివాసులు, రాష్ట్రప్రజలు ఎప్పటికీ అంగీకరించరు. రాజధాని మహిళలు, రైతులే లక్ష్యంగా సాగించిన అమానుషాలకు జగన్ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. ఐదేళ్లు వైసీపీనేతలు ప్రచారం చేసిన కమ్మరావతి.. ఎడారి... శ్మశానం. పందులు తిరిగే ప్రదేశం నుంచి మరలా పాలన ఎలా చేస్తారో సజ్జల చెప్పాలి. 2026లో జరిగే స్థానికసంస్థల ఎన్నికల్లో పోటీకి వెనుకాడుతున్న జగన్ .. మరలా అధికారంలోకి వస్తాడనటం సజ్జల పిచ్చితనం. జగన్.. అమరావతిపై వైసీపీ నేతల అంతరాంతరాల్లో దాగి ఉన్న కపట..క్రూరత్వాలు దాచాలంటే దాగేవి కావని సజ్జలకు తెలుసు. ఏరోటికాడ ఆపాట పాడటం.. ఏ అవసరానికి ఆ గొడుగు పట్టే దుర్మార్గుల పాలనతో సర్వం కోల్పోయిన ప్రజలు వారికి ఎప్పటికీ అధికారం కట్టబెట్టరని సజ్జల గ్రహిస్తే మంచిది.

**ఐదేళ్ల అవినీతితో జగన్ ప్రపంచస్థాయి స్కామ్ స్టర్ గా పేరు పొందాడు**

ఐదేళ్లలో రాష్ట్రాన్ని లూఠీ చేసి, ప్రజల్ని అప్పులపాలుచేసి, షెల్ కంపెనీలు. .. నమ్మిన బంట్ల ద్వారా తరతరాలక సరిపడా సొత్తును దేశం దాటించిన జగన్ పాలన ప్రపంచంలోని అవినీతిపరులకు ఒక కేస్ స్టడీ. అందుకే జగన్ ఇప్పటికే ప్రపంస్థాయి స్కామ్ స్టర్ గా పేరు గడించాడు. అవకాశవాద, విధ్వంసకర రాజకీయాలకు అసలైన ప్రతినిధి జగన్. చూసినవారు ఆహా అంటారంటున్న మెడికల్ కాలేజీల్లో ఎన్ని ప్రవేశాలు జరిగాయో, కన్వీనర్ కోటాలో ఎందరు ఎస్సీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు సీట్లిచ్చాడో జగన్ చెప్పాలి. రాజధానిని నిర్మించడం.. మెడికల్ కాలేజీలు కట్టడమంటే రుషికొండ ప్యాలెస్, పార్టీ కార్యాలయాలు కట్టినంత తేలికకాదు జగన్. పీపీపీ విధానమంటే తనదోపిడీకి పనికొచ్చిన క్విడ్ ప్రోకో విధానం కాదని జగన్ గ్రహించాలి. పీపీపీ విధానం లేకుండా ఏ దేశం..ఏ రాష్ట్రంలో నిర్మాణాలు జరుగుతున్నాయో జగన్ చెప్పాలి. మరలా జగన్ గెలవడం మిథ్య.. ఆంధ్రుల రాజధానిగా అమరావతి నిలవడం తథ్యం. జగన్ కు మరలా అవకాశమిస్తే అమరావతి సహా, రాష్ట్రమే ప్రపంచపటంలో కనుమరుగవుతుందని ప్రజలకు తెలుసు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# శెట్టిబలిజ కులం సర్టిఫికెట్లు జీవో జారీ పట్ల హర్షం.- మంత్రి సుభాష్ కు శెట్టిబలిజలు కృతజ్ఞతలు



**కాట్రేనికోన సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** శెట్టిబలిజ కులస్తులకు శెట్టిబలిజ బీసీ బి సీరియల్ నెంబర్ -4 గా కులం సర్టిఫికెట్లు యధావిధిగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 6 ను జారీ చేయడం పట్ల ఆ సామాజిక వర్గం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బీసీ సీనియర్ నాయకులు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుత్తుల వెంకట సాయి అధ్యక్షతన నాయకులు కాట్రేనికోనలో సమావేశమై జీవో జారీకి కృషి చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుత్తుల సాయి మాట్లాడుతూ మంత్రి వాసంశెట్టి శుభాష్ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి వెంటనే తీసుకువెళ్లి గౌడ్ తొలగించి శెట్టి బలిజ కులం సర్టిఫికెట్లు ఇప్పించేందుకు విశేష కృషి చేసి జాతికి ఎంతో ఉపకారం చేశారని కొనియాడారు. అన్నదమ్ములుగా ఉండే బీసీ కులాల మధ్య మనస్పర్థలు వచ్చేలా వైసీపీ పాలనలోనే గౌడ్ ( శెట్టిబలిజ ) కులం సర్టిఫికెట్లుగా మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారని సాయి ఆవేదన వ్యక్తం చేశారు.. అప్పట్లో పదవులను ఏలుతున్న శెట్టిబలిజ నాయకులు ఎవరూ పట్టించుకోలేదని, మంత్రి సుభాష్ చిత్తశుద్ధితో కృషి చేసి సీఎం ద్వారా పాత జీవోలో మార్పులు చేసి బీసీలకు చెందిన గీత కులాలకు న్యాయం చేశారన్నారు. తాము గౌడ కులానికి వ్యతిరేకం కాదని, ఎప్పటిలాగే శెట్టిబలిజం కులంగా కులం సర్టిఫికెట్లు మాత్రమే కావాలని కోరుకుంటున్నామని సాయి అన్నారు. ఇప్పటివరకు శెట్టిబలిజ కుల బలాన్ని చూపించి నాయకులు పదవులు పొందారని, మంత్రి సుభాష్ కులం కోసం మాత్రమే నిస్వార్ధంగా పనిచేసి చిరస్థాయిగా పేరు తెచ్చుకున్నారని గుత్తుల అభినందించారు. మంత్రి సుభాష్ ను అభినందించి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశం తీర్మానించింది. శెట్టి బలిజ నాయకులు శీలం సూర్య నారాయణ, విత్తనాల వెంకటరమణ, కడలి వెంకట సత్యనారాయణ, వనచర్ల నాగేశ్వరరావు, విత్తనాల బుజ్జి, వాసంశెట్టి రాజేశ్వరరావు, కముజు సర్వేశ్వరరావు,గొవ్వాల సత్తిబాబు, శీలం ప్రసాద్,కొప్పిశెట్టి ఏడుకొండలు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నారా లోకేష్ భవిష్యత్తు కు అడ్డంకి అవుతారనే మిథున్ రెడ్డి అక్రమ అరెస్టు



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కేవలం సీఎం చంద్రబాబు కుమారుడు నారా లోకేష్ భవిష్యత్తు కు అడ్డంకి గా మారుతారనే భయంతోనే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని లిక్కర్ కేసు లో అక్రమంగా అరెస్టు చేశారని శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆరోపించారు. శనివారం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఎంపీ మిథున్ రెడ్డి లో ములాఖాత్ అయ్యారు. అనంతరం జైలు బయట విలేకరులతో మాట్లాడుతూ.... చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రజాబలం ఉంది కాబట్టే మాజీ సీఎం కిరణ్కుమార్రెడ్డి పై ఎంపీ గా గెలిపించాలన్నారు. దీన్ని ఓర్వలేక ఎవ్వరో ఎ1,ఎ2 చెప్పారంటూ లిక్కర్ కేసు లో మిథున్ రెడ్డి ని అక్రమంగా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. మిథున్ రెడ్డి అరెస్టు తమను ఆశ్చర్యానికి గురి చేయలేదని, గతంలో కూడా టీడీపీ ప్రభుత్వ హయాంలో మిథున్ రెడ్డి పై కేసులు నమోదు చేశారన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అమ్మాయి మిస్సింగ్ అయ్యారని గగ్గోలు పెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చాక ఎన్ని కేసులు నమోదు చేశారని ప్రశ్నించారు. అలాగే ప్రీతిబాయి ఆత్మహత్య కేసులో డీఎన్ఏ రిపోర్టు ను టీడీపీ నాయకులే మార్చారని, ఈ విషయం లో పవన్ టీడీపీ నాయకులను ప్రశ్నించాలని సూచించారు. అనంతరం రుడా మాజీ అధ్యక్షురాలు మేడపాటి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ... చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబానికి రాజకీయంగా ఎదుర్కొలేక మిథున్ రెడ్డి ని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురి కాక తప్పదన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేయలేక డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు పెడితే అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వం పై అప్పుడే విసిగిపోయారని అందుకు నిదర్శనం సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక పోస్టులే ఉదాహరణ అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ యువ నాయకుడు జక్కంపూడి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల కులాల మధ్య చిచ్చు పెట్టింది టీడీపీ నే




మాజీమంత్రి చెల్లుబోయిన వేణు

**రాజమహేంద్రవరం: సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** గీత కార్మికుల కులాల విషయంలో మంత్రులు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని మాజీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్ కృష్ణ అన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 1997లో గత ముఖ్యమంత్రి చంద్రబాబు గీత కార్మికుల విషయంలో జీవో 16ను తీసుకువచ్చిందన్నారు. దీని ఆధారంగానే నేడు శెట్టి బలిజ కులాల విషయంలో తెగలను విభజిస్తూ కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ విషయంలో వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో ప్రకారం ఇలా జరిగిదంటూ జీవోలకు, మోమెకు తేడా తెలియని మంత్రులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం వైసీపీ ని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక కులాల మధ్య చిచ్చు పెట్టిందని అర్ధంపర్ధం లేని ఆరోపణలు చేయడం తగదన్నారు. వైసీపీ కులాల మధ్య చిచ్చు పెట్టిందని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గౌతు లచ్చన్న గారి ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం చరమగీతం పాడిందని ఆవేదన వ్యక్తంచేశారు. గీత, నేత కార్మికులకు అండగా వైసీపీ ఉందని, అందుకే వారి కుటుంబాల్లో ఎంతోమంది ఇంజనీర్లు, డాక్టర్ అయ్యాయన్నారు. కుల వృత్తులు వారి పనిముట్లను అందిస్తే వారు ఆర్థికంగా బలోపేతం అవుతారా అని ఆయన ప్రశ్నించారు. తాము ఎటువంటి చీకటి జీవో ఇవ్వలేదని, జీవో కాపీ రిలీజ్ చేస్తే అది ఫేక్ జీవో ఎలా అవుతుందని అన్నారు. మెమో ను జీవో అంటూ అవగాహన లేకుండా మంత్రి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. లచ్చన్న గారి ని ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయసాధనకు తూట్లు పొడుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో రాజమండ్రి పార్లమెంటు వైసీపీ అధ్యక్షుడు డాక్టర్ గూడూరు శ్రీనివాస్, వైసీపీ నాయకులు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21 నుంచి దేవి చౌక్ లో దసరా ఉత్సవాలు

ప్రతి రోజూ అమ్మవారికి నిత్య అలంకరణలు,

ఉదయం, సాయంత్రం వేళల్లో అమ్మవారికి

మంగళ వాయిద్యాలు, నిత్య హారతులు

ఈనెల 28న 108 దంపతుల పూజ

అక్టోబర్ 12న అన్న సమారాధన








**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 21నుంచి రాజమహేంద్రవరం దేవి చౌక్ లోని శ్రీ శ్రీ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి నవరాత్రుల మహోన్నత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీదేవి 2025 సంవత్సరం శ్రీదేవి మహోన్నత సమితి అధ్యక్షులు బత్తుల రాజరాజేశ్వర రావు తెలిపారు. శనివారం దేవి చౌక్ లోని శ్రీ దేవి కళ్యాణ మండపంలో అమ్మవారి ఉత్సవ పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం విలేకరుతో మాట్లాడుతూ... ఈనెల 21 ఆదివారం రాత్రి 9:45 నిమిషాలకు శ్రీదేవి విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఈనెల 22 సోమవారం ఉదయం 6:18 నిమిషాలకు కలశస్థాపన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం 7 గంటలకు శ్రీ బాల త్రిపుర సుందరీ అమ్మవారికి మంగళ వాయిద్యాలతో నిత్య హారతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ,22న అమ్మవారికి శ్రీ స్వర్ణ కవచ కనకదుర్గ దేవి, 23న శ్రీ గాయత్రీ దేవి, 24న శ్రీ అన్నపూర్ణ దేవి, 25న శ్రీ మహాలక్ష్మీ, 26న శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి, 27న శ్రీ శ్యామల దేవి గా, 28న శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవిగా, 29న శ్రీ సరస్వతీ దేవిగా, 30న శ్రీ దుర్గాదేవి గా, అక్టోబర్ 1న శ్రీ మహిషాసుర మర్ధినిగా, 2న శ్రీ రాజ రాజేశ్వరీ దేవిగా అలంకరించి నున్నట్లు తెలిపారు. అలాగే ఉత్సవాలు ప్రతిరోజూ రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది విద్యుత్ అలంకరణ ప్రత్యేకంగా ఉండనుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు ముత్యాల కుమారరెడ్డి, గంధం భైరవి స్వామి, ఆకుల వెంకటేశ్వరరావు, కార్యదర్శి అల్లక సత్యనారాయణ (బాంబు), కోశాధికారి బత్తుల ఈశ్వరరావు, సహాయ కార్యదర్శులు పిల్లా వెంకటేశ్వరరావు, మాదిరెడ్డి చంద్రశేఖర్ నరసింహ రావు, పిల్లి వెంకట రమేష్, ఆశపు దుర్గా మల్లిఖార్జున రావు (మల్లి బాబు), ఆకుల నాగ సత్యనారాయణ, యండమూరి భాస్కరరావు, రాచకొండ విశ్వేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# గోదావరి నదిలో దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

## ఒడ్డుకి చేర్చి కాపాడిన పోలీసులు,జాలర్లు.





**ఆలమూరు,సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** గోదావరి నదిలో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది.పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలో కొత్త కాలనీకి చెందిన కుంపట్ల వెంకన్న కుమారుడు సత్యనారాయణ(65) అను ఆసామీ ఆలమూరు మండలం జొన్నాడ బ్రిడ్జ్ 15వ పిల్లర్ వద్ద నుండి చనిపోవాలని గోదావరిలోకి దూకుతుండగా అటుగా రాజమండ్రి వైపు వెళ్తున్న 2023 బ్యాచ్ కి చెందిన ప్రొబేషనరీ ఉమెన్ డిఎస్పి అయినా పి.ప్రదీప్తి చూసి వెంటనే ఆలమూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి నరేష్ కి ఫోన్ చేయగా అంతట ఎస్ఐ అక్కడే దగ్గర్లో విధులు నిర్వహిస్తున్న స్టేషన్ కానిస్టేబుల్ అయిన పలివెల రాజు, జొన్నాడ హైవే మొబైల్ హెూంగార్డ్ అయిన సాయి తో దగ్గర్లో గోదావరి నదిలో చేపలు వేటాడుతున్న జాలర్లయిన జొన్నాడకు చెందిన జక్కాల సూరిబాబు, కోమల దుర్గ ప్రసాద్ సహాయంతో పడవపై వెళ్లి గోదావరిలో కొట్టుకుపోతున్న సదరు కుంపట్ల సత్యనారాయణ ను కాపాడి ప్రథమ చికిత్స నిమిత్తం ఆలమూరు గవర్నమెంట్ ఆసుపత్రి కు తీసుకువెళ్ళి ప్రొబసనరీ డీఎస్పీ ప్రదీప్తి దగ్గర ఉండి ఆరోగ్య కేంద్రంలో చేర్చారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేసినారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు డాక్టర్లు తెలియజేసినారని పోలీసులు తెలిపారు.ఇంత త్వరగా స్పందించి ఒక మనిషి ప్రాణాలు కాపడినందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు,కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్,రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ప్రొబేసనరి డీఎస్పీ ప్రదీప్తి,ఆలమూరు ఎస్ఐ నరేష్.పోలీసు సిబ్బంది రాజు,సాయి,జాలర్లు సూరిబాబు,దుర్గాప్రసాద్ లకు పలువురు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# అమరవీరుల మారక స్థూప ఆవిష్కరణలో పాల్గొన్న చామల



**ఆలేరు సెప్టెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గం లోని శాలి గౌరారం మండలంలోని వల్లాల గ్రామంలో 1947లో భారత స్వాతంత్ర అనంతరం, 1948లో వల్లాల గ్రామంలో జాతీయ జెండా ఎగరవేసినందుకు జరిపిన కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన పదిమంది విద్యార్థుల స్మారక స్థూపాన్ని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షులు హనుమంతరావు లతో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని, స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి విశ్వనాథన్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, సిపిఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి చా వెంకటరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు....

# ప్రధాన పార్టీలకు అతని ఆప్షన్...??



**చండూరు మండలం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం, పుల్లెంల గ్రామానికి చెందిన వెంకట్ రామ్ రెడ్డి అలియాస్ టామ్ రెడ్డి ఇప్పుడు చండూరు రాజకీయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలు ఎటైనా మారవచ్చు. మొదటినుంచి అభ్యర్థిగా అనుకుంటున్న ప్రధాన నాయకుడు ఒకవేళ పక్క పార్టీలోకి జంపు అయినా%ొ%. లేదా బరిలో నిలపాలనకుంటున్న అభ్యర్థులకు ప్రజల్లో మైలేజీ లేదని తేలిన వెంటనే రిక్రూట్మెంట్ కి కనుచూపుమేరలో కనపడే ఆప్షన్ నాయకుడే టామ్ రెడ్డి. ఈయన ఎంబీఏ చదివి అమెరికాలో ఐదేళ్లపాటు వ్యాపారం చేసి వచ్చారు. పుట్టిన ప్రాంతంపై ఉన్న మమకారంతో గత రెండేళ్లుగా నియోజకవర్గంలో తిరుగుతూ టిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. పేద విద్యార్థులకు ఇప్పటికే అనేక సహాయ కార్యక్రమాలు చేపట్టారు.ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. అయితే తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదని తనకు ఉన్నంతలో ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లుగా ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రధాన పార్టీలు అవకాశం ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధమా అని? క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ప్రజలు కోరుకుంటే తప్పక ఆలోచిస్తానని ఆయన తెలిపారు. అంటే ఆయన జడ్పిటిసి రేస్ లో ఉన్నట్లుగా స్పష్టమవుతుంది. మరి చూడాలి రానున్న ఏ పార్టీ నుంచి బరిలో ఉంటారో.

# రామకృష్ణ మృతి తీరనిలోటు

## వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు





**రౌతులపూడి సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం ములగపూడి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు అంకంరెడ్డి సతీష్ సోదరుడు రామకృష్ణ మృతి తీరని లోటు అని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ములగపూడి లో మృతి చెందిన రామకృష్ణ భౌతికాయాన్ని సందర్శించి గిరిబాబు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అంకంరెడ్డి రామకృష్ణ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాసిరెడ్డి జమీల్, గొల్లు దివాణం, వాసిరెడ్డి భాస్కర్ బాబు, గొల్లు వెంకటరమణ, సోమరౌతు తిరుమల వెంకన్న దొర, కేదారి శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# డ్రైవర్స్ కాలనీలో అన్న సమారాధనలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు





**గోకవరం, సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామంలోని డ్రైవర్స్ కాలనీలో వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా దుర్గమ్మ ఆలయం సమీపంలోని విఘ్నేశ్వర యూత్ మండపం వద్ద శనివారం అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన రాష్ట్రాధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. స్వామివారి అన్నప్రసాదాలను స్వయంగా స్వీకరించిన ఆయన, భక్తులకు భోజనాన్ని వడ్డించి అందరితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ ఏడాది డ్రైవర్స్ కాలనీలో దుర్గమ్మ ఆలయం వద్ద దసరా మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మహోత్సవాల విజయవంతం కోసం కావాల్సిన సహాయ, సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. డ్రైవర్స్ కాలనీపై తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. గతంలో కూడా దుర్గమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం ఐదు లక్షల రూపాయలు విరాళం అందజేసిన విషయాన్ని స్మరించుకున్నారు. "ప్రజల అండదండలతోనే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుంది. నేను ఎల్లప్పుడూ మీ అందరికీ అండగా ఉంటాను" అని కంబాల శ్రీనివాసరావు భక్తులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పసల గణేష్, దేశాల నరేష్, పెద్దాడ వెంకన్నదొర, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, అంబటి శ్రీను, మహిపాల పాండు, కమిటీ సభ్యులు, స్థానిక యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముత్యుని కుటుంబాన్ని పరామర్శించిన బీ చల్లమల్ల



**నారాయణపురం మండలం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు వాయిల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్టు సత్యనారాయణ గారి మాతృమూర్తి బిట్టు అండాలు గారు పరమపదించిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి... ఆమె అకాల మరణం పట్ల చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించిన...ప్రియతమ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు...చలమల్ల కృష్ణారెడ్డి గారు మరియు చండూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ వంగూరు యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గోకవరంలో వైసీపీకి షాక్ పలువురు ముస్లింలు టిడిపి చేరిక

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సాదర స్వాగతం



**గోకవరం, సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం లో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఇటీవల పలువురు ముస్లిం నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. కృష్ణుని పాలెం గోపికృష్ణ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టిడిపిలో చేరిన కొత్త సభ్యులకు పార్టీ కండువాలు వేసి నెహ్రూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల తీర్పుతో ప్రతిపక్ష హెూదా కూడా కోల్పోయిన వైసీపీని వదిలి, ప్రజలకు రంజకపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం వైపు ప్రజలు ఆకర్షితులవుతున్నారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలతో తెలుగుదేశం పార్టీ ప్రజల మన్ననలు పొందుతోంది. జగ్గంపేట నియోజకవర్గంలోకి పలువురు చేరికలు దీనికి నిదర్శనం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గునిపె భరత్, మాజీ జెడ్పిటిసి సభ్యులు పాలూరి బోసు బాబు, సీనియర్ నాయకులు పోసిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పంటకాలువలో చని పోయిన కోళ్ళు

## పౌల్ట్రీ యజమానులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్





**అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి, సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** దేవరాపల్లి, మండలంలోని మారేపల్లి శివారు చేనులపాలెం సమీపంలో రైవాడ కాలువలోను, చెరువు ల్లోను పౌల్ట్రీ యజమానులు చనిపోయిన వందలాది కోళ్ళను రాత్రి సమయంలో వేసి వెళ్ళిపోయారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం కోళ్ల కుప్పలు తెప్పలుగా పడి ఉన్న కాలువ, చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వెంకన్న విలేకరులతో మాట్లాడారు. పంటపోలాలు మధ్యలో ఉన్న కాలువలోను చెరువులో చనిపోయిన కోళ్ళను తీసుకువచ్చి వేయడం వలన చుట్టు ప్రక్కల కళ్ళాలు వారు పోలాలు వెంట వెళ్లే వచ్చేటప్పుడు దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇది ప్రజలు ప్రాణాలకు తీవ్ర ప్రమాదమని తెలిపారు. గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికే పెంపుడు చేపలు చెరువుల్లో చికెన్, పశుమాంసం కుళ్ళిన వ్యర్థాలను వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు పౌల్ట్రీ యజమానులు బరితెగించి ఇటువంటి ఘాతుకానికి పూనుకున్నారని తెలిపారు. వెంటనే సంబంధించిన అధికారులు చొరవ తీసుకోని వెంటనే చనిపోయిన కోళ్ళ వ్యర్థాలను తొలగించి ప్రజలు ప్రాణాలు కాపాడాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డ్ లో అంబెడ్కర్ కోనసీమ జిల్లాను తూర్పు గోదావరి జిల్లాగా ముద్రించడం దుర్మార్గం



**కాట్రేనికోన సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వము జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను తూర్పుగోదావరి జిల్లాగా ముద్రించడం దుర్మార్గమని ముమ్మిడివరం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండించింది. తక్షణమే స్మార్ట్ రేషన్ కార్డులలో జిల్లా పేరును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా మార్చాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తప్పు చేసినట్లు భావిస్తున్నామని షెడ్యూల్ కులాల వారి మనోభావాలు దెబ్బతినే విధంగా తమ నాయకుని పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును తప్పు పట్టింది. లేనిపక్షంలో అంబేద్కర్ వారసులు,అభిమానులు నుండి ప్రభుత్వం తీవ్ర నిరసన ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు.భారత రాజ్యాంగం నిర్మాత కు ఇచ్చే గౌరవం ఇదేనా ప్రశ్నించారు. ఈ పత్రిక సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షులు బదుగు భీమేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి వాకపల్లి భీమారావు, ట్రెజరర్ దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శనివారం సందర్భంగా జనార్ధనస్వామికి ప్రత్యేక పూజలు



**ఆలమూరు,సెప్టెంబర్ 13(అఖండ భూమి న్యూస్):** నారద మహర్షి ప్రతిష్టితమైన నవ జనార్దన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్దనస్వామివారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రాత:కాలంలో సుప్రభాతం, తొలి హారతి కార్యక్రమాలకు భక్తులు పోటెత్తారు. అనంతరం నాలుగు శనివారాలు, నాలుగు ప్రదక్షిణలలో భాగంగా భక్తులు ప్రదక్షిణలు పూర్తి చేసి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి అలంకరణ విశేషంగా భక్తులను ఆకట్టుకుంది. దేవస్థానం పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ప్రసాద వితరణ జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# వ్యవసాయ రైతుల బాధ దేవుడికి తెలుసు ప్రభుత్వానికి తెలవదు



**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కోడ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో శనివారం నాడు బాల్కొండ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి ఆ రైతు పక్షాన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత లం తీవ్రంగా ఉందని ఇంత జరిగిన ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఒక్క అక్కడికెళ్ళి వర్షం ఇంకో పక్కన ప్రభుత్వం నష్టపోయేది రైతు అని వేముల ప్రశాంత్ రెడ్డి చెప్పుకొచ్చారు రాష్ట్రవ్యాప్తంగా యూరియా కోసం రైతు పడే కష్టాలు ఎంతో అంతా కాదు వ్యవసాయ కార్యాలయం ఎదుట లైన్ కోసం చెప్పులు సంచి బొంతలు ఏసుకొని అధికారుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఈ ప్రభుత్వంలో మనం కండ్లతోని చూస్తున్నాం గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి రైతన్నలకు ఎప్పుడు రాలేదని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది . అధికారులకు అడుగుతే చేతులు దులుపుకునే మాటలు మాట్లాడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మనిషికి రెండు సంచులు ఇస్తామని పిలిచి పోలీసులతో బెదిరిస్తున్నారని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు ఈ పరిస్థితిల యూరియా అందకపోతే చేతికి వచ్చిన పంట రోగి బాట పడుతుందని పంట రైతులు చెప్పుకోవచ్చారు రైతులు ఇబ్బంది పడుతున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది. ఉందని చెప్పారు కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది గత 15 సంవత్సరాల క్రితం అప్పటి కాంగ్రెస్ హయాంలో ఇదే గతి ఉందని ఎమ్మెల్యే చెప్పుకోవచ్చారు ఇది రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం అని ఎమ్మెల్యే చెప్పారు కేసీఆర్ చేసిన అప్పుతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసాం రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు పంపుడు తప్ప ఎం చేసాడు సమాధానం చెప్పి దమ్ము ఉందా అని ప్రశాంత్ రెడ్డి సవాల్ చేశారు మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. ఒక్క సంచి యూరియా కోసం చెప్పులు, పట్టా పుస్తకాలు లైన్లో పెట్టి గంటలు తరబడి నిలబడి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అయినా ఒక్క యూరియా బస్తా కుడా దొరకని పరిస్థితి ఉంది యూరియా కోసం %దీ=ూ% పార్టీ పక్షాన అసెంబ్లీ లో పోరాటం చేసినా, రాష్ట్ర వ్యాప్తంగారైతులు యూరియా కావాలని మొత్తుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వంలో చలనం లేదు అటు రాష్ట్ర వ్యాప్తంగా మరియు ఇటు బాల్కొండ నియోజకవర్గం లో యూరియా కొరత ఉంది బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం గిరిజన ప్రాంతాల్లో మరియు మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామంలో యూరియా కోసం రాత్రంబవళ్ళు తిండి నిద్రా హారాలు మాని రైతులు పడిగాపులు కాసిన పరిస్థితి ఉంది కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్థాయని కేసీఆర్ గారు ఎప్పుడో అన్నారు కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారుకాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని బాధపడుతున్నారు రైతులు. కేసీఆర్ రాకున్నా మొదలు ఏ పరిస్థితులు ఉన్నాయో కాంగ్రెస్ పార్టీ వచ్చాక మళ్ళీ అవే పరిస్థితులు వచ్చాయి వరి పొట్ట దశకు వస్తున్నది..ఈ రెండు మూడు రోజుల్లో యూరియా అందకపోతే దిగుబడి రాదు. రైతు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది మక్కలు పూర్తి కావాచ్చింది.. పసుపు కు పోటాష్, యూరియా కలిపి వెయ్యాలి. వరికి యూరియా సక్కగా ఇవ్వటం లేదు మరి పసుపు పరిస్థితి ఏంటి.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అనాదు అనేక ఆగం మాటలు మాట్లాడినారు మాది రైతు ప్రభుత్వం అని మోసం మాటలు చెప్పారు.కాని ఇది రైతు రాజ్యం కాదు దగా రాజ్యాంగ మారింది 2 లక్షల రుణమాఫీ అన్నారు, రుణమాఫీ పూర్తి గా చేయకుండా రైతులను మోసం చేసారు 15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబందు ఎగొట్టారు వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు. వ్యవసయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు విద్య శాఖ అధికారులు షట్ డౌన్ అని చేతులు దులుపుకుంటున్నారు ఒక్క యూరియా బస్తా ఇయ్య చాతకాదు కానీలక్ష యాభై వేల కోట్లతో మూసి రివర్స్ ఫ్రంట్ చేస్తా అంటాడు చేతగాని ప్రభుత్వం రైతులకు ఒక్క యూరియా బస్తా ఇయ్య చేత కాదు కానీ లక్షల కోట్లతో ఫ్యూచర్ సిటీ కడుత అంటాడు రేవంత్ రెడ్డి అని వేముల విమర్శించారురేవంత్ రెడ్డి వి



అన్ని బుద్దర్ ఖాన్ మాటలు, లఫంగి మాటలు జిల్లా వ్యవసాయ అధికారి తో క్షేత్ర స్థాయి %ూా% లతో రిపోర్ట్ తెప్పించుకుంటే .. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు తెలుస్తాయి. యూరియా కోసం నిలదీస్తే కేంద్ర ప్రభుత్వం పై నెపం నెట్టుతున్నారు.. అందరితో కలిసి ఢిల్లీలో ధర్నా చేద్దాం అని %దీతిం% పార్టీ పక్షాన మేము వస్తాం అని అసెంబ్లీ లో చెపితే మోడీ ని నిలదీసే ధైర్యం లేదు యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులపై సమీక్ష చేయడానికి సమయం లేదు కానీ నిత్యము కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులపై తిట్టడానికి సమయం ఉంది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లపై కమీషన్ ల పేరు మీద ఎంక్వయిరీ ల పేరు మీద అక్రమ కేసులు పెట్టి ఎట్లా జైల్లో వేద్దామా అన్న ఆలోచన తప్ప రేవంత్ రెడ్డి కి రైతుల ఇబ్బందులపై ఆలోచించే శ్రద్ధ లేదు హామీల అమలు గురించి అడిగితే కేసీఆర్ అప్పులు చేసిండు అని మాట్లాడుతున్నారు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం గత 10 ఏండ్లలో కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల 80 వేల కోట్ల అప్పు మాత్రమే చేసింది అని చెప్పింది కేసీఆర్ చేసిన అప్పుతో మిషన్ భగీరత, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, రోడ్లు, బ్రిడ్జి లు, భవనాలు, హాస్పిటల్స్ ఇలా అనేక పనులు చేపట్టాం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు ఏండ్లలోనే 2 లక్షల 20 వేల కోట్లు అప్పు చేసి తట్టేడు మట్టి తీసావా ఎక్కడైన, ఒక్క ప్రాజెక్ట్ కట్టావా, ఒక్క గుంత అయినా పూడ్చావా ఎం చేసావు రేవంత్ రెడ్డి అని తెలంగాణ ప్రజలు అడుగుతున్నారు సమాధానం చెప్పు మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది,ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది ఇప్పటి కైనా కమిషన్ లు తీసుకునుడు ఢిల్లీకి మూటలు పంపుడు లాంటి పనులు, బుద్దర ఖాన్ మాటలు మాట్లాడటము అపి పాలనా మీద దృష్టి పెట్టి ఇచ్చిన హామీలు అమలు చేయమని డిమాండ్ చేస్తున్నాం రైతులకు సరిపడా యూరియా అందజేయాలనీ ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నాం లేకుంటే మహిళ రైతులతో కలిసి ప్రభుత్వం పై పోరాడుతాము. మీడియా సమావేశంలో తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు టిఆర్ఎస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరామర్శల పర్యటన అనారోగ్యులు, బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన శాసనసభ్యుడు







**గోకవరం, సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట శాసనసభ్యుడు, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ గోకవరం ప్రాంతంలో పలు వ్యక్తులను పరామర్శిస్తూ సానుభూతి తెలిపారు. ఇటీవల అనారోగ్యానికి గురైన టిడిపి నాయకుడు దాసరి రమేష్‌ను ఆయన స్వగృహంలో కలిసి ధైర్యం నింపారు. అలాగే తంటికొండ సీనియర్ టిడిపి నాయకుడు, మాజీ ఎంపీటీసీ గెద్దం బాబు కుమారుడు శ్రీరామ్‌కు గోకవరం ఆదిత్య మల్టీ స్పెషల్టీ ఆసుపత్రిలో ఆపరేషన్ జరగడంతో, ఆసుపత్రి నందు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అదేవిధంగా, ఇటీవల కాలంలో కన్నుమూసిన వైసిపి నాయకుడు దాసరి సీతబాబు కుటుంబ సభ్యులను జ్యోతుల నెహ్రూ పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధలో ఉన్న కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, దాసరి తమ్మన్న దొర, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, గోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు, తంటికొండ దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, పాలురి బోసుబాబు, వైసిపి నాయకులు దాసరి చినబాబు, సుంకర వీరబాబు, టిడిపి మండల నాయకులు దాసరి సీతారామకృష్ణ, గునిపే భరత్, మలిరెడ్డి సిరి, బద్దిరెడ్డి బాబి, గళ్ళ రాము, మండిగ గంగాధర్, పోసిన ప్రసాద్, ఎస్ బాబు, బద్దిరెడ్డి రవి, నాగం వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రోత్సాహమే ఆత్మవిశ్వాసానికి దిక్సూచి



**సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మానవ జీవితం సుఖ దుఃఖాలకు ఆశ నిరాశలకువిజయాలకు పరాజయాలకు నిలయం మనిషి మాట మరొక మనిషికి భద్రత భరోస నిస్తుంది ప్రోత్సాహం మార్పుకు గొప్పశక్తిప్రోత్సాహం సామాజిక ఆర్థిక మార్పులకు దిక్సూచిశిశువు తొలి నడక మొదలుపెట్టినప్పుడు తల్లి నీకు వస్తుందనే మాట బలాన్నిస్తుంది తల్లిపై విశ్వసనీయతక బాట వేస్తుంది శిష్యుణ్ణి గురువు పరీక్షల ముందు నువ్వు చేయగలవు నువ్వు రాయగలవు అనే మాట విద్యార్థి లోకంలో ధైర్యాన్ని ంది కసి పట్టుదనుపురి కోల్పుతుందివిద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దుతుంది క్రీడాకారుడు ఓటమి పాలైతే మరోసారి గెలుస్తావన్న స్నేహితుని మాట క్రీడాకారునిలో పట్టుదలను క్రీడాస్ఫూర్తిని పురికొల్పుతుంది పొలంలో రైతు కూలీలు కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికున్ని పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఉత్తమ బహుమతులతో ప్రోత్సహిస్తే ఉత్సాహంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తారు ప్రోత్సాహం సమాజంలో మెరుగైన సంబంధాలను పెంచుతుంది ఇతరులు విజయాలు సాధించినప్పుడు అభినందిస్తే ప్రోత్సహిస్తే వారితో అభిమానం ఆప్యాయత బలోపేతం అవుతుంది కుటుంబంలో పిల్లలు సాధించిన విజయాలకు తల్లితండ్రులు తెలిపే అభినందనలు వారిలో పట్టుదలను సాధించాలన్న కాంక్షను సృజనను నైపుణ్యాలను బలోపేతం చేస్తుంది ఆపదలో ఉన్నపుడు స్నేహితుడు పలికిన ధైర్య వాక్యం మనోధైర్యాన్ని పెంచుతుంది సమాజంలో ప్రోత్సాహక వాతావరణం ఉంటే ఆర్థికవ్యవస్థలో ఉత్పాదక శక్తి 40 శాతంపెరిగినట్లు విద్యార్థుల్లో 50% విశ్వాసంతో ఉత్తమ ఫలితాలతో ముందడుగువేసినట్లు విద్యా సర్వేల్లో తేలింది దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ వాక్యం ప్రోత్సాహానికి పునాది ప్రగతిశీల సమాజానికి దిశ దశ పరస్పర సహకారం ఉల్లాసం ఉత్సాహం ప్రోత్సాహకర సమాజాన్ని నిర్మిస్తుంది ప్రోత్సాహకర వాతావరణం సమాజాన్ని మార్చుతుంది ప్రోత్సాహంతో ప్రేరణ కలిగి ప్రేరణతో ఆత్మవిశ్వాసం పెరిగి ఆత్మవిశ్వాసమే విజయాలకు పునాదిగా నిలుస్తుంది ప్రోత్సాహం ప్రగతికి పురోగతికిచోదక శక్తిగా నిలిచి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు దిక్సూచిగా నిలుస్తుంది నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక కరీంనగర్ 9440245771

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలోని ఫతేపూర్, మంతిని, ఆలూర్, మిర్దపల్లి. మదనపల్లి గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు శనివారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి, మనో ధార్యాన్ని చెప్పి అండగా నేనుంటానని భరోసా ఇచ్చారు. మృతి చెందిన వారి ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంటా కలిగోట గంగాధర్, చింత ప్రవీణ్, మామిడిపల్లి రాజేందర్ రెడ్డి, చిన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎగ్ బాబా కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే పైడి



-ఎగ్ బాబా మృతి చెందడంతో..

-కుటుంబానికి అండగా నేనుంటా..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం జిరాయత్ నగర్ కు చెందిన ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకుడు ఎగ్ బాబా మృతి చెందడంతో శనివారం బిజెపి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శనివారం ఎగ్ బాబా కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఎగ్ బాబాతో ఉన్న స్నేహాన్ని గుర్తు చేసుకున్నారు. ఎగ్ బాబా కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సమస్య వచ్చిన తనకు చెప్పాలని ఎగ్ బాబా కుమారులను సూచించారు. ఎగ్ బాబా ఆత్మకు శాంతి చేకూర్చాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆకాంక్షించారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆరుట్ల దంపతుల పోరాటపటిమ చరిత్రలో నిలుస్తుంది...

సిపిఐ ఆధ్వర్యంలో నివాళులు...



**ఆలేరు సెప్టెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆరుట్ల దంపతులు చూపిన పోరాటపటిమా చరిత్రలో నిలిచిపోయిందని సిపిఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల ఆరుట్ల దంపతుల స్మారక విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వారు ప్రజలతో కలిసి చేసిన పోరాటాలు, త్యాగాలు ఎన్నటికీ మరువలేము అని అన్నారు. ఆరుట్ల దంపతుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాఘవపురం మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజయ్య, సిపిఐ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రధాన పార్టీలకు అతని ఆప్షన్...??



**చండూరు మండలం సెప్టెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** చండూరు మండలం, పుల్లెంల గ్రామానికి చెందిన వెంకట్ రామ్ రెడ్డి అలియాస్ టామ్ రెడ్డి ఇప్పుడు చండూరు రాజకీయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలు ఎటైనా మారవచ్చు. మొదటినుంచి అభ్యర్థిగా అనుకుంటున్న ప్రధాన నాయకుడు ఒకవేళ పక్క పార్టీలోకి జంపు అయినా%ా%. లేదా బరిలో నిలపాలనకుంటున్న అభ్యర్థులకు ప్రజల్లో మైలేజీ లేదని తేలిన వెంటనే రిక్రూట్మెంట్ కి కనుచూపుమేరలో కనపడే ఆప్షన్ నాయకుడే టామ్ రెడ్డి. ఈయన ఎంబీఏ చదివి అమెరికాలో ఐదేళ్లపాటు వ్యాపారం చేసి వచ్చారు. పుట్టిన ప్రాంతంపై ఉన్న మమకారంతో గత రెండేళ్లుగా నియోజకవర్గంలో తిరుగుతూ టిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. పేద విద్యార్థులకు ఇప్పటికే అనేక సహాయ కార్యక్రమాలు చేపట్టారు.ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. అయితే తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదని తనకు ఉన్నంతలో ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లుగా ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రధాన పార్టీలు అవకాశం ఇస్తేపోటీచేసేందుకు సిద్ధమా అని అఖండభూమి ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ప్రజలు కోరుకుంటే తప్పక ఆలోచిస్తానని ఆయన తెలిపారు. అంటే ఆయన జడ్పీటిసి రేస్ లో ఉన్నట్లుగా స్పష్టమవుతుంది. మరి చూడాలి రానున్న ఏ పార్టీ నుంచి బరిలో ఉంటారో.

# సెప్టెంబర్ 15 నుంచి ఉన్నత విద్యాసంస్థల బంద్....

ఉన్నత విద్య సంస్థల సమాఖ్య నిర్ణయం....




**హైదరాబాద్ సెప్టెంబర్ 13. (అఖండభూమి న్యూస్):** తెలంగాణలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయకపోతే సెప్టెంబర్ 15 నుంచి కళాశాలలను హైదరాబాద్ ఏకంగా బంద్ చేయనున్నట్లు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. ఈ విషయమై ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డిని కలిసి సమాఖ్య సభ్యులు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసేవరకు బంద్ ను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి రోజును ఇంజనీర్స్ డేగ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆరోజును బ్లాక్ డే గా ప్రకటిస్తూ, ఇంజనీరింగ్, ఫార్మా, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ సహా వృత్తి విద్య కళాశాలలో బంధు నిర్వహిస్తామని చెప్పారు. డిగ్రీ, పీజీ కళాశాలలో 16వ తేదీ బంద్ చేపట్టనున్నట్లు తెలిపారు. పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని అన్నారు. వాటిలో ఇప్పటికే టోకెన్ విడుదల చేసిన 1200 కోట్లు అయిన ఈనెల 30వ తేదీ నాటికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల బంధు కొనసాగిస్తే దాదాపు పది లక్షల మంది విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఫీజు రీఎంబర్స్మెంట్ విధానం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం అని అన్నారు. ఈ పథకం ద్వారా పేద, వెనకబడిన తరగతి విద్యార్థులు, కళాశాలల ఫీజు చెల్లించకుండా చదువుకోవచ్చు అని తెలిపారు. ప్రభుత్వం కళాశాలకు ఫీజు చెల్లిస్తూ, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం కృషి చేస్తుందని అన్నారు. కళాశాలలకు బకాయిలు రాకపోవడంతో కళాశాలలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు. దానం మొదటి సారి జరుగుతున్న అంశం కాదని, కళాశాలలు బందు ప్రకటించడం కొత్త అవకాశం, ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డికి సమాఖ్య సభ్యులతో చర్చించినప్పటికీ, బకాయిలు విడుదలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు.....

# కలెక్టరేట్‌లో అధికారులతో కలెక్టర్ కృతిక శుక్లా తొలి సమావేశం

ప్రజా సమస్యల పరిష్కారంలో స్పష్టమైన వైఖరి, మూల కారణాలపై దృష్టి అవసరం

ముందస్తు ప్రణాళికలు, సమస్యల నివారణ దిశగా వ్యూహాలు

%-% శీఘ్ర పరిష్కారమే లక్ష్యం

ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల అమలులో నిబద్ధత, పారదర్శకత తప్పనిసరి

ప్రజలకు నమ్మకంతో కూడిన పరిపాలన మన ముందు ఉన్న ప్రధాన లక్ష్యం

వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం తో అడుగులు వేయాలి

టీం గా కలిసి కట్టుగా జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా.




**చిలకలూరిపేట సెప్టెంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అధికారి కృతిక శుక్లా శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా పరిపాలనలో తీసుకోబోయే దిశ, రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చర్చించాల్సిన పలు అంశాలపై స్పష్టమైన సమీక్ష నిర్వహించండం జరిగింది.

**స్పష్టమైన వైఖరి సమస్యల పరిష్కార దిశగా అడుగులు**

జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అర్థం చేసుకోవడంలో అధికారుల నుండి స్పష్టమైన వైఖరి అవసరమని సూచించారు. ప్రతి శాఖలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, దరఖాస్తులు, కేసులను సమగ్రంగా పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. సమస్యలను సగటు దృష్టితో కాకుండా, మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని ఆమె నొక్కి చెప్పారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ కి చెందిన అంశాల గురించి సంబంధిత అధికారులు పౌర సేవలు అందించే క్రమంలో మెరుగైన పనితీరు చూపాలని పేర్కొన్నారు




**ముందస్తు ఆలోచన శీఘ్ర పరిష్కారమే లక్ష్యం**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, క్షేత్ర స్థాయిలో సమస్యలు మూడో వ్యక్తి ద్వారా తన వద్దకు రాకుండా ముందుగా మీరే గుర్తించి వాటికి తగిన పరిష్కార సూచనలతో రావాలన్నారు. సమస్యలు తలెత్తిన తరువాత చర్యలు తీసుకోవడం కాకుండా, ముందుగానే సమస్యల నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం, వరదలు, తాగునీటి సమస్యలు, రహదారి మరమ్మతులు వంటి అంశాలను ముందుగానే అంచనా వేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అంచనాలను తీర్చడం, వారికి కావాల్సిన సౌకర్యాలను సమయానికి అందించడం పరిపాలన లక్ష్యంగా కావాలని ఆమె స్పష్టంచేశారు.

**ప్రభుత్వ ప్రాధాన్యతా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నిబద్ధత..**

కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, పేదల సంక్షేమ కార్యక్రమాలు జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలని పేర్కొన్నారు. ఈ పథకాల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, నిబద్ధతతో, సమయ పాలనతో అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రతి అధికారి విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించి ప్రజల్లో పరిపాలనా పరంగా నమ్మకం పెంచాలని ఆమె స్పష్టం చేశారు.

**విధి నిర్వహణలో క్రమశిక్షణ ప్రజా నమ్మకమే పరమావధి**

కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అన్ని స్థాయిల్లో పరిపాలనలో బాధ్యతాయుత ధోరణి కనబరచాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా అందిస్తున్న సేవలు ప్రజలకు నిజ సమయంలో చేరేలా అధికారులు పర్యవేక్షించాలి."ప్రజలు ప్రభుత్వంపై ఉంచే నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మనందరి బాధ్యత" అని కలెక్టర్ స్పష్టంచేశారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి కలెక్టరేట్ కు రావడం జరుగుతోందని, వాస్తవంగా డివిజన్ మండల పరిధిలో వాటికి సంబంధించిన పరిష్కారం లభిస్తున్న, అధికారులు సరైన విధంగా చర్యలు తీసుకోవడం లో లోపం, ప్రజల సమస్య పూర్తి వివరాలు తెలుసుకోవడం లో చొరవ చూపక పోవడం ప్రధాన కారణం అన్నారు. మనందరం కలిసి కట్టుగా టీం లా పని చేసి జిల్లాను అగ్ర గామిగా నిలపడం లో సమన్వయం పరస్పర సహకారం తో కలిసి పని చేద్దాం అని కలెక్టర్ కోరారు. సెప్టెంబర్ 15, 16 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ సందర్భంలో జిల్లా కు చెందిన ముఖ్యమైన సమస్యలు, రాష్ట్ర, కేంద్ర స్థాయిలో రావలసిన అనుమతులు, నిధులు మంజూరు తదితర అంశాలపై శాఖల వారిగా చర్చించడం జరిగింది. ఈమేరకు సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ,జిల్లా రెవెన్యూ అధికారి , ఆర్డీవో లు ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖాతాలతో బోలెడు లాభాలు

# జాయింట్ అకౌంట్లతో ప్రయోజనాలు ఇవే



ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా తప్పనిసరి అయ్యింది. చదువు, ఉద్యోగం, వ్యాపారం.. ఇలా అన్ని అవసరాలకు కీలకంగా మారింది. ఆర్థిక లావాదేవీలు సక్రమంగా జరగడానికి బ్యాంకు ఖ్లాతా చాలా అవసరం. సాధారణంగా ఒకరికి ఒక ఖ్లాతా ఉంటుంది. అయితే ఇద్దరు, అంతకంటే ఎక్కువ మందికి కలిపి బ్యాంకులు జాయింట్ ఖాతాను కూడా అందజేస్తాయి. దీన్నే ఉమ్మడి ఖాతా అని కూడా పిలుస్తారు. ఉమ్మడి ఖాతాలను ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది దీన్ని ఉపయోగించుకోవచ్చు. ఇలాంటి ఉమ్మడి ఖాతాల వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బ్యాంకులలో జాయింట్ ఖాతాలను జీవిత భాగస్వామితో కలిసి లేదా పిల్లలతో కలిసి తెరవొచ్చు. స్నేహితులు, వ్యాపార భాగస్వాములతో ప్రారంభించవచ్చు. భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం జాయింట్ ఖాతాలో సభ్యుల సంఖ్యపై నిబంధనలు లేవు. అయితే కొన్ని బ్యాంకులు నలుగురికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. వీటిలో పొదుపు, కరెంట్, ఫిక్సడ్ లేదా రికరింగ్ డిపాజిట్ ఖ్లాతాలు ఉంటాయి. ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) కూడా దేశంలోని పౌరులతో కలిసి ఉమ్మడి ఖాతాను తీసుకునే అవకాశం కూడా ఉంది. జాయింట్ ఖాతాను దానిలోని సభ్యులలో ఎవ్వరైనా నిర్వహించవచ్చు. ఒకరు మరణించిన తర్వాత మరొకరు దాన్ని కొనసాగించే అవకాశం ఉంటుంది. ఖాతాలోని ఏ లావాదేవీకైనా సభ్యులందరి సంతకం తప్పనిసరిగా కావాలి. అలాగే ఖాతాలోని సభ్యులందరూ తమ ఆధార్, పాన్, పాస్ పోర్టు లేదా ఓటరు గుర్తింపు కార్డులను అందజేయాలి. అదనపు భద్రత కోసం ఉమ్మడి ఖాతాకు నామినీకి కూడా నియమించుకోవచ్చు. ఉమ్మడి ఖాతాకు సంబంధించి అందరు సభ్యులకు సమానంగా బాధ్యతలు ఉంటాయి. ఖాతాలోని ఓవర్ డ్రాఫ్టులు, రుణాలు ఇతర వాటికి బాధ్యులుగా ఉంటారు. ఖాతాలోని డిపాజిట్ల ద్వారా వచ్చిన వడ్డీ ఆదాయాన్ని పన్ను విధించడం కోసం ప్రాథమిక ఖాతాదారుకు ఆపాదిస్తారు. సభ్యుల మధ్య ఏమైనా వివాదాలు ఏర్పడితే ఆ సమస్య పరిష్కారమయ్యే వరకూ ఖాతాను స్తంభించవచ్చు. అలాగే మూసివేయడానికి అందరి సమ్మతి అవసరం. ఉమ్మడి ఖ్లాతాను ప్రారంభించడం చాలా సులభం. ముందుగా బ్యాంకుకు వెళ్లి, జాయింట్ ఖాతా దరఖాస్తును పూర్తి చేయాలి. ఖాతాదారులందరి గుర్తింపు, చిరునామా రుజువు, లేటెస్ట్ పాస్ పోర్టు ఫోటోలను అందజేయాలి. ఖాతాను ఎవరు నిర్వహించాలో తెలిపే ఆపరేషన్ మోడ్ ను ఎంచుకోవాలి. ఆ బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా ఖాతాలో కనీస డిపాజిట్ చేయాలి. అనంతరం మీ ఉమ్మడి ఖాతా అమల్లోకి వస్తుంది. ఉమ్మడి ఖాతాలో సభ్యులందరూ సమష్టిగా నిర్ణయం తీసుకోవచ్చు. ఇవి వ్యక్తిగత ఖాతాల కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తాయి. డబ్బు ఆదా చేయడానికి ఉపయోగంగా ఉంటాయి. ఇద్దరి వ్యక్తుల మధ్య నిధులను బదిలీ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. ఉమ్మడి పెట్టుబడులు, ఇతర ఆర్థిక కార్యకలాపాలను చాలా సులభంగా నిర్వర్తించగలం. కుటుంబంలోని సభ్యులందరూ కలిసి తీసుకుంటే కుటుంబ ఆర్థిక వ్యవహారాలను చాలా సలువుగా ట్రాక్ చేయగలిగే అవకాశం కలుగుతుంది.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రవీందర్ కి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం









**సంగారెడ్డి జిల్లా అందోల్ మండల ప్రతినిధి (అఖండ భూమి ప్రతినిధి సెప్టెంబర్ 23):** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రవీందర్ కి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి అర్జునయ్య, మాజీ వార్డు మెంబర్ గోపాల్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మెహన్, మాజీ వార్డు మెంబర్ కమలమ్మ, మాజీ అధ్యక్షకార్యదర్శులు జార్జ్, అరవింద్ మరియు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు విద్యార్థులు అంతేకాకుండా తోటి ఉపాధ్యాయుడు మాజీ ఉత్తమఅవార్డు గ్రహీత సాయిల్ సారు, పాల్గొన్నారు.

# ఆకుల వీరబాబు కి 5000 రూపాయలు ఆర్థిక సహాయం

ఆకుల వీరబాబు పలకరించిన మురళిరాజు





**ప్రత్తిపాడు(అఖండభూమి న్యూస్ సెప్టెంబర్ 13):** ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన ఆకుల వీరబాబు ఇటీవల కాలంలో కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకున్నారు వారు నివాసానికి వచ్చారని తెలిసి వారి ఇంటికి వెళ్లి పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వీరబాబు కి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జువ్వల సుజాత,బాబులు ఎంపీటీసీ నానిపల్లి చంటి కోలా తాతబాబు జువ్వల దొరబాబు తూపాటి బాబ్జి దొడ్డిపట్ల కృష్ణ జువ్వల దొరబాబు దాడి పుత్రయ్య నాగులపల్లి ఏసు పోకనాటి వెంకటేశ్వరరావు నల్ల వెంకటేష్ బాబు శెట్టి రాఘవ తిమ్మిశెట్టి రాజా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559